జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :311 పేజీలు 8 వెల : 5 మంగళవారం 15 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక


ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్
బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-
బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# జలవివాదంపై కేంద్రం చొరవ

## ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ
## చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
## నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు



న్యూఢిల్లీ/అమరావతి: ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్
పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది. మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్. యువరాజ్, కార్తికేయ మిశ్రా,కె. కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు. పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ,ఉద్యానవనాలు,ఓడరేవులు,వ సౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

## గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు.. ఏపీ ప్రజలకు గర్వకారణం: చంద్రబాబు

అమరావతి: గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు.

## పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా

రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం

అరకు కాఫీకి అంతర్‌ఆజతీయ ఖ్యాతికి కృషి

మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి

2లో..







## కుట్రలు, కుతంత్రాలే వైకాపా ధ్యేయం
అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం
మంత్రి గొట్టిపాటి రవి కుమార్




## కాలంకాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం

రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు.




## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు

వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం

పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి


## ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము

2లో..







## రేషన్ కార్డు.. పేదవాడి ఆత్మగౌరవం

కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్

పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే


కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ

కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి

బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం

రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది

## జల వివాదం.. తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు



దిల్లీ: జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది.మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. దిల్లీ వెళ్లనున్న ఏపీ సీఎం చంద్రబాబుఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి



న్యూఢిల్లీ:రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ– చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది.
చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

## కుట్రలు, కుతంత్రాలే వైకాపా ధ్యేయం



ఒంగోలు: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మంత్రి డీబీవీ స్వామితో కలిసి పర్యటించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. 33/1 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. కుట్రలు, కుతంత్రాలే ధ్యేయంగా వైకాపా వ్యవహరిస్తోందని విమర్శించారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అన్నారు. ఇకపోతే పేర్ని వ్యాఖ్యలు దుర్మార్గమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని,ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థను
నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా విద్యుత్ కొరతను అధిగమించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రి డీబీవీ స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగితేనే జగన్ కుట్రలను ఛేదించగలమని చెప్పారు. అరాచకం–విధ్వంసంతో జగన్ చేసే కుట్రలను అభివృద్ధి–సంక్షేమంతో తిప్పికొడతామన్నారు.

# పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం




అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు. ఇకపోతే గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి అనిత సచివలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని.. ప్రస్తుతం అరకు అంటే కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు– చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఈగల్ పేరును సూచించారు. ఈగల్ టీ–మ్ సభ్యులు సమర్థంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా టీ–మ్‌లు ఏర్పాటు– చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపాం అని హోంమంత్రి అనిత వివరించారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు
. క్వాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్ల వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోల గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు



ఖమ్మం: కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ–ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు–బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు– ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు–, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు–కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు–కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్దాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శు భసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ
లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు– జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?


గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే.
రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు.

## రేషన్ కార్డు.. పేదవాడి ఆత్మగౌరవం



నల్గొండ:బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు– వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ
సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు.

## కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది




హైదరాబాద్:కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు–కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను ఛేదిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఎడిటర్ : సి. శేఖర్ యం

# మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు: గోవాకు అశోక్ గజపతిరాజు

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




కేంద్ర ప్రభుత్వం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొత్త గవర్నర్ల నియామకాలను ఆమోదించారు. హర్యానా, గోవాతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్ లకు కొత్త గవర్నర్లను నియమించినట్లు రాష్ట్రపతి భవన్ సోమవారం ప్రకటన వెలువరించింది. కొత్త గవర్నర్లలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియామకం అయ్యారు. హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ ను నియమించారు. యూనియన్ టెరిటరీ లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా నియామిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.
అంతకు ముందు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బి.డి.మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి.. అంతకు ముందు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బి.డి.మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి.. మిశ్రా స్థానంలో జమ్మూ కశ్మీర్ డిప్యూటీ సీఎంగా పనిచేసిన కవిందర్ గుప్తాను నియమించారు. దీంతో లడఖ్ తో పాటు గోవా, హర్యానా గవర్నర్ల నియామకాన్ని ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నారు. దీంతో లడఖ్ తో పాటు గోవా, హర్యానా గవర్నర్ల నియామకాన్ని ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన అశోక్ గజపతి రాజు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు. ఎన్డీఏ ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖ
మంత్రిగా
పనిచేశారు. సుదీర్ఘ రాజకీయ, పాలనా అనుభవం ఉన్న ఆయనను గోవా గవర్నర్ గా నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. పీఎస్ శ్రీధరన్ పిళ్లై స్థానంలో ఆయన గోవా గవర్నర్ గా బాధ్యతలు తీసుకోనున్నారు.
ప్రొఫెసర్ గా సుదీర్ఘ అకడమిక్ అనుభవం ఉన్న అషిమ్ కుమార్.. రాజకీయ విశ్లేషకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనను హర్యానా గవర్నర్ గా నియమించారు. ఇక కవీందర్ గుప్తా బీజేపీ సీనియర్ నాయకులు. జమ్మూ కశ్మీర్ ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బి.డి.మిశ్రా రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో కవీందర్ గుప్తాను నియమించారు.

# సత్య నందం తల్లి కి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ సత్య నందం మాతృమూర్తి కీ"శే"గౌర్ల రోజమ్మ అనారోగ్యంతో ఈరోజు స్వర్గస్తులైనారు ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి మాజీ Zptc రఘు పతి రెడ్డి చిట్యాల రాము ధర్మసాగర్ ధర్మశాస్త్రి భగవంతు సత్యం చారి అంజి కేశవ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# 5 లక్షల LOC అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అవతలివారికి ఆపదంటే అక్కున చేర్చుకునే స్వభావం ఆయనదిఆపద ఎంత పెద్దదైన తాను అండగా ఉంటారని భరోసా ఇచ్చి ఆ కుటుంబానికి పెద్ద కొడుకుల బాధ్యత వహించడం ఆయన నైజంవనపర్తి శాసనసభ్యులు గౌరవ తూడి మేఘారెడ్డి పేద ప్రజలకు అండగా నిలబడుతూ వారి కుటుంబాలలో పెద్ద కొడుకు పాత్ర పోషిస్తున్నాడని చెప్పడానికి ఇదొక చక్కటి ఉదాహరణరేవల్లి మండలం నాగపురం గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం కుమారుడు శ్రీశైలం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారుమెరుగైన వైద్యం అందించేందుకు తమ ఆర్థిక స్తోమత సరిపోద్దంటూ వారి కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని కలిసి తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారుఅందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు కావలసిన LOC మంజూరు చేయటకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక చొరవతో ఆ బాధిత కుటుంబానికి రూ 5 లక్షల %LOC% మంజూరయ్యిందిఈ క్రమంలో... మంజూరైన 5లక్షల %LOC%ని సోమవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే స్వయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మా కుటుంబానికి అండగా నిలిచి పెద్ద మొత్తంలో5 లక్షల %LOC% అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారుకార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, %KB% నాయుడు, సురేందర్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులు స్వీకరించిన

**అదనపు ఎస్పి సంగుపోగు మహేందర్**

**మెదక్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ. సంగుపోగు మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ సంగుపోగు మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని అన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టండి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పెండింగ్ లేకుండా చూసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...
( నేడే సోమవారం) కలెక్టరేట్ సమావేశం మందిరంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి జిల్లా మంత్రి ద్వారాఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.( నేడే సోమవారం) మొత్తం ఫిర్యాదులు 80 వచ్చాయి. ప్రజల ఫిర్యాదు సాధ్యమైనంతత్వరగా పరిష్కరించినందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలా అధికారులు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు( రెవెన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా మీడియా పౌరసమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇన్చార్జ్ లోకల్ బాడీ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. వనపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం.

# కేజీబీవీలో 6 నుండి 10 వరకు సీట్లు భర్తీ

**ఇంటర్మీడియట్ ఫస్ట్ఇయర్ ఎంపీసీ గ్రూపు నందు 16 సీట్లు ఖాళీలు - ప్రిన్సిపల్ శైలజ**

**నందవరం (ఉదయం న్యూస్ )**



మండల పరిధిలో కేజీబీవీ స్కూల్ నందు 6 నుండి 10 వరకు సీట్లు భర్తీ కావడం జరిగిందని ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆరవ తరగతి ప్రవేశం కొరకు ప్రభుత్వం కేటాయించిన సీట్లు మరియు 7,8,9,10 తరగతులలో ఉన్న ఖాళీలు భర్తీ అయినట్లు ఆమె తెలిపారు. స్కూల్లో విద్యార్థులను చేర్పించుకోవాలని ఎవరు ఒత్తిడి చేసే ప్రయత్నం చేయరాదని సూచించారు. కేజీబీవీలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపు నందు 16 సీట్లు ఖాళీలు ఉన్నట్లు ఆమె చెప్పారు.
చేరాలి అనుకున్నా విద్యార్థులు స్కూలు సందర్శించి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు.



# రోడ్డు నిర్మాణ విషయమై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత:

**బిజెపి మండల అధ్యక్షుడు బుల్లెద్దుల కిరణ్, సీనియర్ నాయకులు వీరయ్య**

**ఉదయం న్యూస్ :దేవనకొండ జులై 14**

దేవనకొండ మండలం పరిధిలోని పి కోటకొండ క్రాస్ నుండి బేతపల్లి వరకు రహదారిని నిర్మిచాలని కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను సోమవారం బిజెపి మండల అధ్యక్షులు బోలెద్దుల కిరణ్ కుమార్ సీనియర్ నాయకులు జంగం వీరయ్య వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు కలెక్టర్ తో మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు ఎంతమంది పాలకులు మారిన గ్రామాల అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు ఎమ్మెల్యేలు ఎంపీలు మాటలు వాగ్దానాలకే పరిమితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యం వ్యవసాయ ఆధారిత గ్రామాలు బేతపల్లి బండపల్లి చెల్లెల చెల్లెమల గుండ్లకొండ గుడిమిరాళ్ల తెగదొడ్డి లక్క సాగరం రైతులు పండించే పంటలను మార్కెట్ కు తరలించాలన్న రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నరన్నారు ఏదైనా అత్యవసర వైద్య సదుపాయం కావాలన్నా చికిత్స నిమిత్తం ఆసుపత్రి కీ వెళ్లాలన్న గర్భిణీ మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోగా ప్రజా పాలకులు పట్టించుకోక ఆయా గ్రామాల ప్రజలు రైతులు మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రహదారి నిర్మాణం తక్షణమే చేపట్టాలని వారు కోరారు

# ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**ఉదయం న్యూస్ వనపర్తి.**





మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భారీగా తరలివచ్చి డిప్యూటీ సీఎం కి స్వాగతం పలికిన మధిర ప్రజానీకం%ౌ స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా ౦ ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ప్రతి వారం బిల్లులు చెల్లింపు, వేగంగా ఇంటి నిర్మాణానికి నిధుల మంజూరు
దేశంలోనే తొలిసారిగా ౦ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ప్రతి నెల ఆదాయం రైతులకు పిలుపు: మహిళా సంఘాలకు భూములు లీజుకు ఇవ్వండి ౦ ఎకరాకు ?35,000 ఆదాయం మహిళల కోసం ప్రత్యేకంగా మైక్రో ఇండస్ట్రియల్ పార్కులు, ఉచిత బస్సు ప్రయాణాలులీజుకు మహిళా సంఘాల నుంచి ఇప్పటికే 150 బస్సులు, లక్షల్లో ఆదాయం1 సంవత్సరంలో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి ?22,500 కోటు 21,600 కోట్ల వడ్డీ లేని రుణాలు %-% కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు %-% 200 కోట్ల పెట్టుబడితో 104 స్కూల్స్ఇది గృహ నిర్మాణం కాదు %-% ప్రజల గుండెల్లో భరోసా నిర్మాణం అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు.

# నాయకులను పరామర్శించిన మాండ్ర..



జూపాడుబంగ్లా గ్రామ నాయకులు సుధాకర్ గారు మరియు తాటిపాడు గ్రామ నాయకులు గోరెసాహెబ్, మన్సూర్ గారు ప్రమాదవశాత్తు గాయపడ్డ విషయం తెలుసుకున్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు మండల నాయకులతో కలిసి పరామర్శించడం జరిగినది. కార్యక్రమంలో సురేంద్రనాథ్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, గిరీశ్వరరెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగినది.

# పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలి.



నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని మాధవ నగర్, మధురా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన పిర్యాదుల మేరకు పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం 6గంటల్లోపే నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని ఆ కాలువలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలువల్లో చెత్త, మట్టి లేకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త తరించే వాహనాల రాకపోకల సమయాలను నమోదు చేసిన రికార్డులను కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట డి. ఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# కేసీ కెనాల్ కు నీటిని విడుదల చేసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్...

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



రైతులు సంతోషంగా ఉంటే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని..వారి సంతోషం మా ద్యేయమని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. 15 సంవత్సరాల చరిత్రలో నేడు సువర్ణ అధ్యయమనిజూలై నెలలోనే కేసీ కాలువకు నీటిని విడుదల చేయడం ఆనందం గా ఉందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ కృషివల్లే ఎక్కడో వర్షాలు కురిసిన నేడు కెసి కెనాల్ కు నీరు రావడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలలో కేసి కాలువ మరమ్మత్తు కోసం ఒక్క రూపాయి కూడా వైసీపీ ప్రభుత్వం విడుదల చేయ లేదన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి...

**కొలిమిగుండ్ల జులై 14 ఉదయం న్యూస్**



బనగానపల్లె మండలంలోని క్రైప గ్రామంలో ఇటీవల కుక్కల దాడిలో చిన్నారి మధుప్రియ మృతి చెందింది. చిన్నారి మధుప్రియ కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు పూలరాజు మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చిన్నారి మధుప్రియ కుటుంబ సభ్యులు నిరుపేదలని అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు వారి కుటుంబంలో ఉద్యోగం కూడా కల్పించాలని పూలరాజు మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు పూలరాజు మాదిగ ఇంకా తదితర నాయకులు కలిసి తహసిల్దార్ నారాయణ రెడ్డికి వారు వినతి పత్రాన్ని అందజేశారు.

# రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న ఎమ్మెల్యే పుట్టా.

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**

రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అని మైదుకూరు ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేకపోయినా నిండు కుండలా ఎర్ర చెరువులో నీళ్లు ఉన్నాయంటే దాని కారణం ఆయన అన్నారు.
మైదుకూరు ఎర్రచెరువుకు కొనసాగుతున్న నీటి ప్రవాహం ఇప్పటికీ కొనసాగుతుందన్నారు.
ముచ్చటగా మూడోసారి ఎర్రచెరువు నింపిన ఘనత ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కె దక్కిందిమునిసిపల్ పరిధిలో త్రాగు నీటి కోసం ఒక్క ట్యాంకర్ అవసరం లేకుండా నీటి సమస్యను తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వందే ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కేసీ



కెనాల్ కు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నీటిని విడుదల చేశారని రైతులు కూడా తమ తమ ఆనందాన్ని
వ్యక్తం చేస్తున్నారు.కేసీ రైతులు సైతం ముందుగానే పైరు పెట్టుకునే వెసులుబాటు కల్పించారు అంటున్నారు.వరి నారు పోసుకుని రైతులు నాట్లు ముందుగా వేసుకునే అవకాశం ఉందన్నారు.రైతుల గురించి నిత్యం ఆలోచన చేసే మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అని ఈ ప్రాంత రైతులు పేర్కొంటున్నారు.అలగనూరు సబ్సిడరి రిజర్వాయర్ కు నిధులు మంజూరు చేపించి కేసీ రైతులకు రెండో కారు పంట పెట్టుకునేలా కృషి చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## జిల్లా పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందానికి అందుబాటులో ఉండి వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన పథకాల పరిశీలనకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జోసెఫ్ మరియు వినోద్ ల నేతృత్వంలో జిల్లాకు వచ్చిన బృందం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కే. హేమావతి తో సమావేశమయ్యి జిల్లాలో వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాల్సిన వివిధ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కేంద్ర గ్రామీణ అభివృద్ధిశాఖ పంపించిన బృందం నేటి నుండి ఈ నెల 24వ తేదీ వరకు జిల్లాలోని బెజ్జంకి, అక్కన్నపేట, కొమరవెల్లి మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంఎన్ఆర్ఇజిఎస్, పింఛన్లు, వాటర్ షెడ్, గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన, గ్రామపంచాయతీలు, అర్బేటి తదితర 12 రకాల పథకాల అమలను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ గ్రామీణభివృద్ధి శాఖకు అందజేస్తారని ఆయా మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలు, ఏపీవోలు సంబంధిత ఇతర అధికారులు అందుబాటులో ఉండి జిల్లాలో అమలవుతున్న సంబంధిత పథకాలను క్షేత్రస్థాయిలో చూపించి వివరాలను అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ అమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పిడి హౌసింగ్ దామోదర్ రావు, ఎల్డిఎం హరిబాబు, పంచాయతీరాజ్ ఇఇ లు చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకీదేవి, డివిజనల్ పంచాయతీ అధికారులు, డిఆర్డిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితా ప్రదర్శన

**మద్దికేర:ఉదయం న్యూస్:**

మద్దికేర మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల యందు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన అర్హుల జాబితాను గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల యందు ప్రదర్శించినట్లు మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కు సంబంధించి గ్రామాల వారీగా అర్హులైన జాబితా రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని,కావున రైతులు జాబితాలో మీ పేర్లు ఉన్నాయో లేదో



### మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల యందు జాబితా ప్రదర్శన.

### మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి.

సరిచూసుకొని,లేనియెడల రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా డి పట్టా, ఇనాం భూములు,రీ సర్వే అయిన గ్రామాలలో ఎవరికైనా అర్హులై ఉండి జాబితాలో పేరు లేకపోతే సంబంధిత రైతు సేవ కేంద్రాలలో అర్జీ ఇవ్వాలని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి రైతులకు తెలియజేశారు.

## సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అసిఫ్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి సూచించారు.

# టిడిపి ఎన్నికల హామీ బాబు సుపరిపాలనపై మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మండిపాటు.

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీ ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్ మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాం రెడ్డి మండిపడ్డారు .సోమవారం మైదుకూరు వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి వైసిపి నాయకులు ,కార్యకర్తల విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేను




మాట్లాడుతూటిడిపి ఎన్నికల హామీ బాబు సుపరి పాలన పై మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి మండి పడ్డారు. సుపరిపాలన అంటే పరిపాలన బాగా చేయాలి, చెప్పినవి నెరవేర్చాలన్నారు.సుపరిపాలన అంటూ ఇంటింటికి తిరుగుతున్న టిడిపి వారి హామీలను ఎండగడుతూ. .మేము కూడా ప్రతి ఇల్లు తిరిగి టిడిపి మోసాలను ఎండగడతామన్నారు .ప్రతి సచివాలయ పరిధిలో ఎంతమందికి ఎంత లబ్ధి చేకూరిందిమేము ఫ్లెక్సీలు వేసామని ఆయన తెలిపారు.
ఒక గంజికుంట పంచాయతీకి 20 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అందించాం అన్నారు.
భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధిమాపాలనలో ఆంధ్రలో జరిగిందని ఆయన పేర్కొన్నారు.పది లక్షల పక్కా గృహాలు కట్టించమన ,చంద్రబాబు ఒక్క ఇంటి స్థలం ఇచ్చాడా ఆయన ప్రశ్నించారు.జగనన్న కాలనీ, రాజీవ్ కాలనీ ,ఇందిరమ్మ కాలనీ అన్నీ కూడా మావే చంద్రబాబుట హయాంలో ఒక్కటైనా ఇచ్చాడా అని పేర్కొన్నారు.రెండు అర్బన్ పిహెచ్ చీలు కట్టించాం ,పాలిటెక్నిక్ కాలేజీకి స్థలాన్ని మంజూరు చేశాము 32 కోట్ల నిధులు మంజూరు చేసామని తెలిపారు.30 పడకల ఆసుపత్రిని నూరు పడకల ఆసుపత్రిగా చేసామని పేర్కొన్నారు.బాలికల పాఠశాల ఇప్పటివరకు 16 నెలలైన పూర్తి చేయలేదని ఎద్దేవచేశారు.రైతు భరోసా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు పడలేదన్నారుకేంద్రంతో కలిపి 20,000 ఇస్తామన్నారు కేంద్రం ఇచ్చింది లేదు చంద్రబాబు ఇచ్చింది లేదని తెలిపారు.చంద్రబాబు ఏ ఒక్కటైనా చేశాడా మేము చేసింది ధైర్యంగా చెప్పుకుంటున్నామన్నారు..రేపటి నుండి మా కార్యకర్త ప్రతి గ్రామము ప్రతి వార్డు తిరిగి కార్యకర్తలకు,ప్రజలకు తెలియజేస్తారన్నారు.టిడిపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని. దానిని అనగదొక్కాలని పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు చేస్తున్నారన్నారు.జగన్మోహన్ రెడ్డి రైతులు నష్టపోతే రైతులను పరామర్శించేందుకు వెళితే వీరికి ఎందుకు భయమని ఆయన ప్రశ్నించారు .లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తే పోలీసులు అడ్డగించాలికానీ వీళ్ళేందిచేసేదన్నారు.ఎన్ని అడ్డంకులు పెట్టిన ప్రజలు వేలాదిగా తరలి వస్తున్నారన్నారు.ఇన్ని ఆంక్షలు ఏ ప్రభుత్వంలోనైనా చూసామా.. యువ గళం పేరుతో లోకేష్ రాష్ట్రమంత తిరిగారు ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని ఆయన తెలిపారు.ఎందుకు ఇన్ని అంక్షలు భయం ఎందుకు.. చంద్రబాబుకు ప్రజల్లో బాగా నష్టపోయామని తెలుసున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల్లోనే ఉంటుంది ప్రజాసేవ చేస్తూనే ఉంటుందని, ప్రజా సమస్యలు ప్రభుత్వం కు తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మైదుకూరు కాజీపేట బ్రహ్మంగారిమఠం దువ్వూరు చాపాడు మండలాలకు చెందిన జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచ్లు ఇతర అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గోవా గవర్నర్ నియమితులైన అశోక్ గజపతిరాజుకు అభినందనలు

## కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

గోవా గవర్నర్గా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సోమవారం ప్రత్యేక అభినందనలు తెలిపారు తెలుగుదేశం పార్టీ స్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరి ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి పార్లమెంటు సభ్యుడిగా అశోక్ గజపతిరాజు ఉన్నారు ఆ తర్వాత కేంద్ర విమానా శాఖ మంత్రిగా పనిచేశారన్నారు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడైన అశోక్ గజపతిరాజుకు ఇప్పుడు గవర్నర్ పదవి ఇచ్చి పార్టీ ఎంతో గౌరవించిందని సూర్యనారాయణ రెడ్డి అన్నారు అశోక్ గజపతిరాజు గవర్నర్ పదవికి వన్నె తీసుకువస్తారని ఆయన కోరారు



## అసంపూర్తిగా ఉన్న తెలుగు గంగ ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ప్రతిఆయాకట్టు రైతుకు నీరు ఇవ్వాలి.

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

కడప జిల్లాలో గత 20 సంవత్సరాల నుండి తెలుగు గంగ ప్రాజెక్టు %ఠీ 1,ఠీ%2,, బ్రహ్మం సాగర్ ప్రాజెక్టులకు నీరు వస్తున్న ప్రాజెక్టు పరిధిలోని పంట, పిల్ల కాలవలు అసంపూర్తిగా ఉండడంతో ప్రతి సంవత్సరం రైతుకుక్రీఫ్,రబి సీజన్ లలో సమయంతో కూడినటువంటి నీరు అందడం లేదని రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షుడు మాడిశెట్టి సహదేవుడు నాయకత్వంలో మైదుకూరు తెలుగు గంగ ప్రాజెక్టు కాలనీ ఆవరణలో ఉన్న తెలుగు గంగ కార్యాలయంలో అందుబాటులో ఉన్న %ఖువష% అధికారి రామ్మోహన్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ గారు పాల్గొన్నారు. ఈ



సమస్యపై రమణ గారు మాట్లాడుతూ 2004 సంవత్సరం నుండి తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలోని డ్యాములకు ప్రతి సంవత్సరంనీరు వస్తున్న ఆయా కట్టు రైతులకు పంట,పిల్ల కాలవలు లేకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంతో తవ్విన కాలువలు కూడా రైతులు ఎక్కడికి అక్కడ పూడ్చి వేయడంతో ఆయకట్టు రైతుకు నీరందడం లేదని కేవలం ప్రాజెక్టు పరిధిలోని %ఠీ1,ఠీ%2, బ్రహ్మం సాగర్ ప్రాజెక్టులకు నీరు వస్తున్న రైతులకు అందడం లేదని ఈ 20 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యే గారు ఆ ప్రాజెక్టుల నుండి చెరువులకు నీరు వదలడం మీడియా ద్వారా ప్రజలకు నీరు విడుదల చేస్తున్నామని చెప్తున్నారు తప్ప 20 సంవత్సరాలు అయితా ఉంటే ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పొలాలకు నీరు అందేందుకు పంట, పిల్ల కాలువలు పూర్తి చేయించడానికి ప్రయత్నించకపోవడం చాలా దారుణమని ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు, ప్రాజెక్టు అధికారులు శ్రద్ధ చూపించి పెండింగ్ పనులు పూర్తిచేసి ఆయా కట్టు రైతులకు నీరు అందజేయకపోతే రైతు సేవాసమితి ఆధ్వర్యంలో రైతులు, ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి దువ్వూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అర్ధాకుల కృష్ణయ్య, కటారు రాఘవేంద్ర, మైదుకూరు మండల శాఖ అధ్యక్షుడు జీవీ. సత్రం ఎల్లయ్య, సమితి మైదుకూరు పట్టణ కార్యదర్శి కే రామ్మోహన్, రైతులు తిప్పాయపల్లె సుబ్రహ్మణ్యం, ఉచ్చలవరం కత్తి నాగిరెడ్డి, ఎల్లంపల్లి సుబ్బారెడ్డి, సైమన్, కృష్ణాపురం చిన్నోడు, పాతపాలెం రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

# ఈ రిజర్వేషన్లు దేశానికే దిక్సూచి.!

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



1920 సంవత్సరంలో సయ్యద్ సిరాజ్ ఉల్ హసన్ నేతృత్వంలో నిజాం ప్రభుత్వం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన 98 హైదరాబాద్ రాష్ట్ర కులాల వారి జనాభా లెక్కింపును, వారి గోత్రాలను, రాజకీయ ఆర్థిక సామాజిక కట్టుబాట్లతో సహా సవివరమైన నివేదికలు తయారు చేసింది. 104 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 75 అంశాలతో కూడిన రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలకు సంబంధించిన వివిధ అంశాలతో కులాల వారీగా శాస్త్రీయంగా ప్రతీ ఇంటి నుండి సేకరించిన గణాంకాలను విస్తృత అధ్యయనం చేసిన తర్వాత అసెంబ్లీలో బీసీలకు 42% విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వాలనే తీర్మానం చేసింది.
బీసీ రిజర్వేషన్ను మండల కమిషన్ పుణ్యమా అని కేంద్ర ఉద్యోగాల్లో 59 సంవత్సరాల తర్వాత, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో కేవలం 27% ఇచ్చింది కేంద్రం. వివిధ న్యాయ స్థానాల తీర్పుల్లో చెప్పినట్టు ఖచ్చితమైన బీసీ గణాంకాలు ఉంటే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించవచ్చనే వాదంతో?ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.
బీసీ సంఘాల ఒత్తిడితో,ఆ ప్రకారం రాష్ట్రంలో కుల గణన ద్వారా పూర్తి గణాంకాలు సేకరించి విస్తృతమైన అధ్యయనం చేసిన తర్వాత, అసెంబ్లీలో బీసీ బిల్లులు పెట్టి దానిని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి 2025 ఏప్రిల్లో పంపింది రాష్ట్ర ప్రభుత్వం. కానీ నేటి వరకు కేంద్రం నుంచి ఎటువంటి సమాచారం లేక పోవడంతో ఇక్కడ పంచాయతీ ఎన్నికలు దాదాపు ఏడు నెలలుగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ సంఘాల తీవ్రమైన ఒత్తిడితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచి ఎన్నికలకు వెళ్లాలని మంత్రి మండలి నిర్ణయించింది. దీంతో తెలంగాణ వెనుకబడిన వర్గాల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.బీసీ రిజర్వేషన్లకు పీవీ నాంది.1992 సంవత్సరంలో పీవీ నరసింహారావు కాంగ్రెస్ ప్రభుత్వం 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 243 అధికరణం ప్రవేశపెట్టడం ద్వారా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లని మొట్ట మొదటిసారిగా ప్రోత్సహించింది. తదుపరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీ రామారావు ప్రభుత్వం 1994లో 34% బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు పరిచి ఆ తర్వాత అనేక సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పంచాయతీ ఎన్నికలు జరగడానికి దోహదపడింది.
కేసీఆర్ తప్పుడు నిర్ణయంతో,హైకోర్టులో 34 శాతం రిజర్వేషన్ల మీద వ్యతిరేక తీర్పు వచ్చిన సందర్భంలో సుప్రీంకోర్టులో స్టే తెచ్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వాలు పంచాయతీ ఎన్నికలను సకాలంలో 34% బీసీ రిజర్వేషన్తో నిర్వహించుకున్నాయి. కానీ 2014లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలతో, న్యాయస్థానాల్లో సరైన వాదనలు సమర్పించకపోవడంతో తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 18 శాతం, 23 శాతం మధ్య నిర్ణయించబడ్డాయి. దాంతో వెనుకబడిన వర్గాలు స్థానిక సంస్థలలో వేలాది స్థానాలు కోల్పోయాయి. ఇక స్థానిక సంస్థల రిజర్వేషన్ వివాదాల్లో 1994లో ఆర్టికల్ 243 పై సవాల్ చేసిన వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో 16 సంవత్సరాల తర్వాత 2010లో తీర్పు వచ్చింది. ఈ తీర్పులో బీసీ సామాజికవర్గానికి స్థానిక సంస్థలో రిజర్వేషన్ ఇవ్వాలంటే కచ్చితంగా గణాంకాలు స్పష్టంగా ఉండాలని చెప్పడం జరిగింది.తెలంగాణ సర్వే చట్టబద్ధమే!1994లో తమిళనాడు ప్రభుత్వం, బీసీ వర్గాల ఆందోళనలతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పెట్టడం ద్వారా రిజ ర్వేషన్లు రాజ్యాంగ సమీక్షకు అవకాశం లేకుండా చేసుకుంది. ఆ విధంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చే విషయంలో తన ఆందోళనలకు ప్రజాస్వామ్య వాదులు వెనుకబడిన వర్గాల మద్దతు కూడగట్టి పార్లమెంట్లో తమ పార్టీ ద్వారా బిల్లు ప్రవేశపెట్టించి ఆమోదం తెలిపేలా చేయాలి. ఒకవేళ అలా జరగకపోతే 1992లో ఇందిరా సహాని వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ అనివార్య పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లు 50 శాతానికి పైబడి పెంచుకోవచ్చని, కానీ గణాంకాలు కచ్చితంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఆ కేసు తీర్పును అనుసరించే ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం మొత్తం రిజర్వేషన్లను 78 శాతానికి పెంచిన విషయం అందరికీ తెలిసిందే. అక్కడి లాగే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణన సర్వే శాస్త్రీయం, సమగ్ర గణాంక సహితం కాబట్టి న్యాయస్థానాల్లో 42% పెంపుపై ఎటువంటి ఆటంకం కలగదని కచ్చితంగా చెప్పవచ్చు.

# మారెళ్ళ సహకార సొసైటీ చైర్మన్ గా వైవీ ప్రభాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**సొసైటీ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన బొందిమడుగుల మోహన్,రాంపల్లి శ్రీనివాసులు.**



**తుగ్గలి:ఉదయం న్యూస్:** మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ గా ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన వైవీ ప్రభాకర్ రెడ్డి సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.అదేవిధంగా సొసైటీ డైరెక్టర్లుగా బొందిమడుగుల గ్రామానికి చెందిన మోహన్,రాంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మారెళ్ళ సొసైటీ సీఈఓ మనోహర్ నాయుడు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి కు,డైరెక్టర్లు మోహన్,శ్రీనివాసులు లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్,డైరెక్టర్లు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.సహకార సంఘాల అభివృద్ధి కొరకు, రైతుల అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మసాలా శీను, బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్,సొసైటీ ఉద్యోగులు మధుసూదన్ నాయుడు, చాంద్ పీరా,షాషావలి,సతీష్,కాశీం, ఖాతాదారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిద్దాం

## రెడ్ల ఐక్యవేదిక పిలుపు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




రెడ్లలో చాలామంది కటిక పేదలు ఉన్నారని అటువంటి పేదల పిల్లలకు హార్థిక సహాయం అందించాల్సిన అవసరం రెడ్ల ఐక్యవేదికపై ఎంతైనా ఉందని అటువంటి పేద విద్యార్థులకు హార్థిక సహాయాన్ని అందిద్దామని సంయుక్తంగా రెడ్ల ఐక్యవేదిక సదస్సులో సభ్యులు పిలుపునిచ్చారు.
నెల్లూరు, శాంతినగర్, నిర్మల సౌధలో రెడ్లఐక్యవేదికసమావేశం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి రెడ్ల ఐక్యవేదిక సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనేక మంది వ్యక్తులు ఉపన్యసించడం జరిగినది ఈ సందర్భంగా మహిళా కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి కవిత రెడ్డి గారి సహకారంతో విద్యార్థిని పిచ్చల అనిత, డీకే డబ్ల్యూ కాలేజ్, ఇంటర్మీడియట్లో 958/1000 టాపర్ గా వచ్చిన సందర్భంగా ప్రోత్సాహక బహుమతిగా 5000 నగదును, డీకే డబ్ల్యూ లెక్చరర్ సుబ్బారెడ్డి గారు 3000 రూపాయలు మరియు వెందోటి ధనుంజయ రెడ్డి గారు 2000 రూపాయలు కలిపి మొత్తం 10,000 చెక్కు రూపంలో విద్యార్థిని అనితకి అందించారు. అలాగే డీకే డబ్ల్యూ కాలేజీ బల్లలల - రిపేరు కు ప్రిన్సిపాల్ రమణారెడ్డి సహాయంకోరగ శ్రీ మేడా హరినారాయణ రెడ్డి( 25వేలు), శ్రీ బొమ్మా సతీష్ రెడ్డి (10వేలు), శ్రీ మొచర్ల సుధాకర్ రెడ్డి (10వేలు), యద్దల రామచంద్రా రెడ్డి (5వేలు) గార్లు బల్లలకు సహాయం చేయడం జరిగింది. అలాగే ఈ నెలలో పుట్టిన కృపాకర్ రెడ్డి, మేడా హరినారాయణ రెడ్డి, కల్లూరు రమణారెడ్డి, శ్యామల నరసింహ రెడ్డి మరియు లాయర్ సృజనా రెడ్డి వారందరితో కేక్ కటింగ్ చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో
అధ్యక్షులు నిర్మల
నరసింహారెడ్డి. కార్యదర్శి గుండాల ప్రతాపరెడ్డి, గౌరవాధ్యక్షులు కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు
ధనుంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు హైటెక్ రమణారెడ్డి గారు, కమిటీ సభ్యులు బూదూరు మల్లికార్జున్ రెడ్డి, దేవళ్ళ కృపాకర్ రెడ్డి, మోచర్ల సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి , కల్లూరు రమణారెడ్డి, మహిళా సభ్యులు సుజాత రెడ్డి, రాజేశ్వరి రెడ్డి, సృజన రెడ్డి పాల్గొన్నారు

# నేస్తం సేవా సంస్థ" అధ్వర్యంలో అన్నదానం..

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



కడప జిల్లా, మైదుకూరు పట్టణంలోని పేదలకు మరియు యాచిస్తూ జీవనం సాగిస్తున్న వారికీ నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేయటం జరిగింది.బాస్మతి రైస్, కోడిగ్రుడ్డు ,పెరుగు సెట్ని తయారు చేసి పలు చోట్ల గుడిసెల్లో ఉండే పేదలకు నిరాశ్రయులకు70 మంది కి దాతల చేత పొట్లాల రూపంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మైదుకూరు కు చెందిన కీ. శే. శ్రీ సోమిశెట్టి పుల్లయ్య గారి23వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు సోమిశెట్టి గిరి,సోమిశెట్టి రాము,సోమిశెట్టి లక్ష్మణ్ సహయ సహకారాలు అందించారు.. వీరికి మా నేస్తం సేవా సంస్థ తరుపున కృతజ్ఞతలు...ఈ కార్యక్రమంలో మైదుకూరు నేస్తం సేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి,సుబ్బరామిరెడ్డి తేజస్విని ,మన్హో ,లౌక్య భవన్ పాల్గొన్నారు. ఎవరైనా దాతలు అందించదలుచుకుంటే తెలిపిన అడ్రస్ లో కానీ సెల్ఫోన్లో కాదు విషయం తెలియజేస్తే మీ దగ్గరికి మేమే వస్తా మనీ వారు తెలిపారు కావుననేస్తం సేవ సంస్థకడప రోడ్డు, మైదుకూరు, కడప జిల్లా,ఆంధ్రప్రదేశ్ - 516172మా ఫోన్ నెంబర్లు..7780190069, 9440425613,9701125092 సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షుడు సాంబశివారెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ప్రభుత్వం బ్రహ్మంగారిమఠం మండలం బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ గా ఎల్లటూరు సాంబశివారెడ్డిని నియమించడం పట్ల తను సహాయ సహకారం అందించిన ప్రియతమ నేత మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు నువ్వు శాలువా బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి ముచ్చటిస్తూ బ్రహ్మంగారి మఠం మండలంలోని రైతులందరికీ సోమిరెడ్డి పల్లె వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ప్రజలు ఎప్పుడొచ్చినా అందరికీ అందుబాటులో ఉండి వారికి కావలసిన అన్ని రకాల పనుల్లో ముందుండి నెరవేస్తానని సాంబశివారెడ్డి తెలిపారు. నాకి సొసైటీ ప్రెసిడెంట్ వచ్చేందుకు కృషిచేసిన మా ప్రియతమ నేత శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ,పూజా శివయ్య ,నాగయ్య, సూరి ,సన్నపురి శ్రీను ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ను శాలువా, బొకేతో ఘనంగా సత్కరించిన యల్లటూరి సాంబశివారెడ్డి మఠం ప్రాంత రైతులకు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందిస్తాం..ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్న సాంబశివారెడ్డి ..ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, పూజ శివయ్య , నాగయ్య ,మస్తాన్, సూరి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ పర్యటనకు వెళుతున్న సీఎం చంద్రబాబు

**ఈ నెల 26 నుంచి 30 వరకు సింగపూర్ పర్యటన**

**చంద్రబాబుతో పాటు వెళ్లనున్న మంత్రులు లోకేశ్, భరత్, నారాయణ, అధికారులు**

**పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండా**

కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 30 వరకు ఆయన పర్యటన సాగనుంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు.సింగపూర్ పర్యటనలో చంద్రబాబు బృందం అక్కడి ప్రభుత్వ పెద్దలతో మరియు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం కానుంది. ఆంధ్రప్రదేశ్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను వారికి వివరించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా తెలియజేస్తారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం మరియు మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నాలు జరగనున్నాయి.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేస్తున్న విదేశీ పర్యటనలు రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనవిగా భావిస్తున్నారు. గతంలో కూడా ఆయన పలుమార్లు విదేశాల్లో పర్యటించి భారీ ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో సఫలమయ్యారు. సింగపూర్ పర్యటన కూడా అదే కోవలో జరుగుతుందని భావిస్తున్నారు.ఈ పర్యటన ద్వారా సింగపూర్ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నారు. అంతేకాకుండా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఉత్తమ విధానాలను కూడా స్వీకరించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# వాసవి క్లబ్ ద్వారా అనేక రకాల సేవలు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




వాసవి క్లబ్ ద్వారా జిల్లాలో అనేక రకాల సేవలు అందిస్తున్నామని ఆ సంస్త ప్రతినిధులు పేర్కొన్నారు . సోమవారం బ్రహ్మంగారిమఠంలోని అమ్మవారి శాలలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి206ఎ జిల్లా మొదటి క్యాబినెట్ సమావేశం గవర్నర్ శ్రీ ముచ్చెర్ల రాధాకృష్ణమూర్తి గారి అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా %IEC% ఆఫీసర్ శ్రీ దొంతు సుబ్రహ్మణ్యం , గెస్ట్ ఆఫ్ హనర్ గా శ్రీ సుభాష్ కుమార్ హాజరైనారు. 14 మంది వాసవి క్లబ్స్ అధ్యక్షులు, జోన్ చైర్మన్లు రీజియన్ ఛైర్మన్లు జిల్లా ఇన్చార్జిలు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, వైస్ గవర్నర్ పెండ్యాల విజయ్ కుమార్ క్యాబినెట్ ట్రెజరర్ శ్రీ పబ్బతి గోపాల్ హాజరైనారు. దాదాపు 200 మంది 26 వాసవి క్లబ్ల నుండి హాజరై ఆరు నెలలపాటు వారు నిర్వహించిన కార్యక్రమాల గురించి సమీక్షించుకొనడం జరిగినదన్నారు.గవర్నర్ గారు చక్కని సేవలు అందిస్తున్న క్లబ్ ప్రెసిడెంట్ ను ఆఫీసర్ ల ను సన్మానించడం జరిగినది.మహా ప్రస్థానం కార్యక్రమం కింద జీవి సత్రం,రైల్వే కోడూర్ వాసవి క్లబ్ సభ్యులు మరణించినప్పుడు ఆ కుటుంబాలకు 25వేలవంతున ఆర్థిక సహాయం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుంచి లభించిన విషయాన్ని గుర్తు చేసుకోవడం జరిగినదన్నారు. వాసవి కుటుంబ సురక్ష పథకం కింద పథకంలోని సభ్యులు మరణించినప్పుడు ఆ కుటుంబమునకు ఆర్థిక సహాయం దాదాపు 8 లక్షల రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పడం జరిగినదన్నారు.అమ్మవారి శాల సెక్రెటరీ శ్రీ పబ్బతి నాగేశ్వరరావు , ఆర్థిక కార్యదర్శి శ్రీ సుంకు నాగేశ్వరరావులను గవర్నర్ గారు సన్మానించడం జరిగినది

# ఏపీ ఏన్జి జి ఓస్ అసోసియేషన్ మైదుకూరు ఎన్నికలు ఏకగ్రీవం.

**అధ్యక్షులుగా గజ్జల చంద్ర మౌళి**

**కార్యదర్శి గా మాచనూరు రాఘువ**

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




మైదుకూరు తాలూకా ఏపీయన్ జీజీఓ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికలకు ఎన్నికల అధికారి గా జిల్లా ఏపియన్జి జీఓ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా రాజశేఖర్, అబ్జర్వర్ గా జిల్లా కార్యదర్శి డి రవికుమార్ ఎన్నికలను నిర్వహించారు.. ఈ ఎన్నికలు కు ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు బి శ్రేనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.
కడప జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు.
మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అధ్యక్షులుగా గజ్జల చంద్రమౌళి,
కార్యదర్శిగా మాచనూరు రాఘవయ్య,
కోశాధికారి లక్కినేని బాబు
సహా అధ్యక్షులు ఆర్జున్ ఉపాధ్యక్షులు గా పెంచల్ రెడ్డీ, రాజన్న, గురు ప్రసాద్, మేరీ సువర్ణ
సంయుక్త కార్యదర్శులు గా
డాక్టర్ వి.సుధ , పద్మావతీ, మునేయ్య, పి.వి.రామ గుప్త, తులసమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ టీం లో ప్రతీ ఒక్కరూ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని, ఉద్యోగులు ఎదుర్కొనే ప్రతి సమస్యను తనదిగా భావించి వారికి న్యాయం చేయాలని ఆయన ఎన్నికైన సభ్యులను కోరారు జిల్లా అధ్యక్షలు బి. శ్రీనివాసులు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవి కుమార్, జిల్లా సహ అధ్యక్షలు తిమ్మా రెడ్డి, జిల్లా కోశాధికారి నిత్య పూజయ్య పద్మనాభా%శీ%, సదా శివయ్య ఎన్నికైన సభ్యులకు శుబాకా%శీ%క్షలు తెలిజేశారు.పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చి ఎన్నికల్లో ఇగ్నైట్ ప్యానెల్ ఘనవిజయం.



బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు పట్టణంలోని సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ నందు పాస్ట్రేట్ కమిటీ ఎన్నికలలో ఇగ్నైట్ ప్యానెల్ ఘన విజయాన్ని సాధించింది.ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికలలో జనరల్ విభాగం నుండి ఇమ్మరాజు విలియం బెనహర్, నాగ దాసరి చెన్నరాయుడు , పెద్దీటి రవి సుధాకర్ బాబు, అల్లూరి సుధాకర్, స్త్రీల విభాగం నుండి అంగా మేరి జయశీల, యూత్ విభాగం నుండి తంబకూరి రాజా లారెన్స్ గెలుపొందారు. ఈ ఎన్నికలలో ఒకే ప్యానల్ నుండి 6 మంది ఎన్నిక కావడం విశేషం. 320 ఓటర్లు ఉన్న ఈ ఎన్నికలలో 312 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ ఎన్నికలలో ఇప్పటివరకు పాలకమండలిలో కొనసాగిన గొడ్డీటి ఎడ్వర్డ్, మూరతోటి సునీల్ కుమార్, కె.ప్రేమ్ స్వరాజ్, ఎస్.దేవానందం, ఎన్.జ్యోతి, మహిళా విభాగం నుండి పోటీ చేసిన జి.ఆర్.జానకమ్మ లు ఓటమి పాలయ్యారు. ఇటీవలే జరిగిన స్త్రీల మైత్రి ఎన్నికలలో సైతం ప్రస్తుతం గెలుపొందిన ప్యానల్ కు చెందిన వీరదాసరి వసుంధర పాల్ గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారపక్షంలో కొనసాగిన పాస్ట్రేట్ కమిటీ వారు ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే ఆలోచనతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, 25 కు పైగా దొంగ ఓట్లను నమోదు చేయించారని, అయినప్పటికీ
వీటన్నిటిని అధిగమించి సంఘ సభ్యులు ఓట్ల ద్వారా తమ ప్యానల్ ను ఆదరించారన్నారు. తమ గెలుపు కోసం
కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే మూడేళ్ల కాలంలో సంఘ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. ఎన్నికల అధికారి గా బద్వేలు సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ డీనరీ చైర్మన్ రెవ.వేల్పుల ప్రసాద్ బాబు వ్యవహరించగా, పరిశీలకులుగా దక్షిణ ఇండియా సంఘం నంద్యాల అధ్యక్ష ఖండ వైస్ ప్రెసిడెంట్ రెవ.పి.ఎ.వరప్రసాద్, ఎన్నికల అధికారులుగా సి.హెచ్.రవికుమార్, పి.అనిల్ పాల్ చక్రవర్తి, ప్రెస్బిటర్ రెవ.జి.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బద్వేల్ పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శభాష్ పురంలో వైసిపి మహిళలపై దాడి చేసిన టిడిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్.**

**వైసీపీ మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి.**

తుగ్గలి: ఉదయం న్యూస్



తుగ్గలి మండలం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గల శభాష్ పురం గ్రామంలో సోమవారం ఉదయం వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన మహిళలపై టిడిపి నాయకులు దాడి చేశారని, దాడి చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్, వైసిపి మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి లు పోలీసులను కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త తన ఇంటి వద్ద మొహర్రం వేడుకలకు మేళం ఉపేందుకు వచ్చిన కొత్త బురుజు గ్రామానికి చెందిన వ్యక్తికి అన్నం పెడుతుండగా టిడిపి నాయకులు అనవసరంగా జోక్యం చేసుకొని
వైసిపి మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా దాడులు చేసిన వారిపై చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించాలని వారు పోలీసులకు తెలియజేశారు.అందువల్ల ఈ దాడి విషయంపై తక్షణమే పోలీసులు స్పందించి దాడులు చేసిన టిడిపి వారిపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి నాయకులు చేస్తున్న అరాచకాలు అంతా ఇంత కాదని వారు ఆవేదన చెందారు. ఇలాగే దాడులు చేస్తూ ఉంటే టిడిపి నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవలసిన ఉంటుందని వారు తెలియజేశారు.

# సప్త మాతృకుల... సందర్శనం... సకల పాప హరణం.....!

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



కడప జిల్లా వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణకాశీ ,పంచనది
క్షేత్రం పుష్పగిరి లోని
శ్రీ వైద్యనాథ స్వామి ఆలయ ప్రాంగణం లోని త్రికూటేశ్వర ఆలయంలో దక్షిణ భాగంలో ఉండే సప్త మాతృక(దేవత)ల విగ్రహం సందర్శిస్తే సకల పాపాలు తొలగిపోతాయని
రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు..
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహం ఎదురుగా త్రికూటేశ్వర స్వామి, ప్రక్కగా భీమేశ్వర స్వామి, వెనుకగా ఉమా మహేశ్వర స్వామి ఉపాలయాలున్నాయని తెలిపారు.
బ్రాహ్మి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి ,చాముండ వంటి సప్త దేవతలు ఈ విగ్రహంలో ప్రస్తుతం కాలవస్తున్నాయన్నారు.బ్రహ్మ దేవుడి శక్తి స్వరూపిణి బ్రాహ్మి, శివుడు శక్తి స్వరూపిణి మహేశ్వరి, కుమారస్వామి శక్తి స్వరూపిణి కౌమారి,, విష్ణు శక్తి స్వరూపిణి వైష్ణవి, వరాహ స్వామి శక్తి స్వరూపిణి వారాహి, ఇంద్రుడి శక్తి స్వరూపిణి ఇంద్రాణి, రాక్షసులను సంహరించే, దుర్గాదేవి రూపం కల శక్తి స్వరూపిణి చాముండ అని ఆయన వివరించారు.

# డిగ్రీ అడ్మిషన్లను వెంటనే ప్రారంభించాలి!

సమగ్రమైన, సమర్థవంతమైన అడ్మిషన్ విధానాన్ని అమలు చేయాలి!.

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**







స్థానిక ఆదోని పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ(PDSO) ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డు నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విద్యాసంవత్సరం ప్రారంభమై, జూన్ నెల ముగిసినప్పటికీ డిగ్రీ నోటిఫికేషన్ గురించి ఎలాంటి సమాచారం లేదు. కోవిడ్‌కు ముందు మే నెలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమై, జూన్ నెలలోపు పూర్తయ్యేది. కోవిడ్-19 మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ గందరగోళంగా సాగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అనేక రాష్ట్రాలు విద్యాసంవత్సరాన్ని సర్దుబాటు చేసి, అడ్మిషన్లను సకాలంలో నిర్వహిస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఈ సమస్య ఇంకా కొనసాగుతోంది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని, ప్రైవేటు కళాశాలలు ముందస్తుగా విద్యార్థులను తమ వద్దకు ఆకర్షిస్తున్నాయి. దీంతో విద్యార్థులు ప్రైవేటు కళాశాలల వైపు ఎక్కువగా మొగ్గే ప్రమాదం ఏర్పడింది. అడ్మిషన్ల ఆలస్యం వల్ల ఫలితాలు ఆలస్యమవడం, అనేక ఉమ్మడి ప్రవేశ పరీక్షలు వాయిదా పడటం, రాష్ట్ర లేదా కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో చదవాలనుకునే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడం వంటివి జరుగుతున్నాయి. అంతేకాక 90 రోజులు నిర్వహించాల్సిన సెమిస్టర్‌ను కుదించడం, కొన్నిసార్లు సెమిస్టర్ ప్రారంభమై రెండు నెలలకే పరీక్షలు నిర్వహించడం జరుగుతోంది. ఒక సెమిస్టర్ పూర్తయ్యేలోపే మరో సెమిస్టర్ ప్రారంభమవడంతో, సిలబస్ పూర్తి చేయడానికి అధ్యాపకులు, చదువుకోవడానికి సమయం సరిపోక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం %NEP%లో భాగంగా సింగిల్ మేజర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దాని స్థానంలో డ్యూయల్ మేజర్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ విషయంపై ఉన్నత విద్యాశాఖ స్పష్టత ఇవ్వాల్సి ఉందని, విద్యార్థులు, అధ్యాపకులతో చర్చలు జరుపుతున్నామని చెబుతోంది. ఈ కారణంగా ప్రైవేటు కళాశాలల గుర్తింపు ప్రక్రియను కూడా నిలిపివేశారు. అడ్మిషన్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో కొనసాగించాలా, ఆఫ్‌లైన్‌కు మార్చాలా అనే దానిపై కూడా చర్చలు జరుగుతున్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. తరగతులు ప్రారంభమయ్యే సమయంలో ఇలాంటి చర్చలు జరపడం ఏమిటి? ఉన్నత విద్యా మండలి ఇంత సీరియస్ అంశాలపై ఇంతకాలం నిర్ణయం తీసుకోకుండా ఏం చేస్తోంది? ఇది అకడమిక్ షెడ్యూల్‌పై, ఇతర ఉమ్మడి పరీక్షలపై ఎంతటి ప్రభావం చూపుతుంది? కొత్త విధానాలను వెంటనే అమలు చేయడం వల్ల కళాశాలలు ఆ విధానాలకు అనుగుణంగా మారడానికి ఎంత సమయం పడుతుంది? విధానాలను ఒక్కసారిగా మార్చడం, వాటిని విద్యార్థులపై బలవంతంగా రుద్దడం వారి మానసిక స్థితి, చదువు పట్ల ఆసక్తిపై ఎంతటి ప్రభావం చూపుతుంది? ఈ విషయాలు ప్రభుత్వానికి
పట్టడం లేదు.

ఇది ఉన్నత విద్య పట్ల ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణిని స్పష్టంగా తెలియజేస్తోంది.కాబట్టి డిగ్రీ అడ్మిషన్లను వెంటనే ప్రారంభించాలని, ఈ సమస్య ఇకపై పునరావృతం కాకుండా విద్యాశాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్రమైన, సమర్థవంతమైన అడ్మిషన్ విధానాన్ని అమలు చేయాలని %PDSO% డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు రాజేష్, ఇమ్రాన్, నరసింహులు, ప్రదీప్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లలో ఇక భద్రతకు పెద్దపీట చీమ చిటుక్కుమన్నా" తెలిసిపోతుంది:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ప్రయాణికుల భద్రతపై రైల్వే శాఖ కీలక నిర్ణయం74 వేల రైలు కోచ్ లలో సీసీ కెమెరాలు ఇప్పటికే ట్రయల్స్ నిర్వహణ.ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ, రైల్వే శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న 74,000 రైలు కోచ్‌లలో త్వరలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తలుపుల వద్ద ఈ కెమెరాలు అమర్చనున్నారు. ఈ చర్య ప్రయాణికుల భద్రతను గణనీయంగా మెరుగు పరుస్తుందని, ప్రయాణికులను లక్ష్యంగా చేసుకునే దుండగులు మరియు ముఠాలను నిరోధిస్తుందని అధికారులు భావిస్తున్నారు.నార్తర్న్ రైల్వేలో లోకో ఇంజన్లు మరియు కోచ్‌లలో విజయవంతంగా సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం జరిగిన ఒక సమావేశంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ బిట్టూ మరియు రైల్వే బోర్డు అధికారులు లోకోమోటివ్‌లు మరియు కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ మరియు ఏర్పాటు యొక్క పురోగతిని సమీక్షించారు.ప్రతి రైలు కోచ్‌కు డోమ్ తరహా నాలుగు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో ప్రవేశ మార్గంలో రెండు కెమెరాలు ఉంటాయి. అదేవిధంగా, ప్రతి లోకోమోటివ్‌లో ఆరు సీసీటీవీ కెమెరాలు ఉంటాయి. వీటిలో ఒకటి ముందు వైపు, ఒకటి వెనుక వైపు మరియు రెండు వైపులా ఉంటాయి. లోకో యొక్క ప్రతి క్యాబ్‌లో ముందు మరియు వెనుక, ఒక డోమ్ సీసీటీవీ కెమెరా మరియు రెండు డెస్క్-మౌంటెడ్ మైక్రోఫోన్‌లు అమర్చబడతాయి.గంటకు 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించే రైళ్లలో కూడా మరియు తక్కువ వెలుతురు ఉన్న పరిస్థితుల్లో కూడా అధిక-నాణ్యత గల దృశ్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైష్ణవ్ రైల్వే అధికారులను కోరారు. ఇండియా ఏఐ మిషన్‌తో భాగస్వామ్యంతో, సీసీటీవీ కెమెరాల ద్వారా సేకరించిన డేటా పై కృత్రిమ మేధస్సు ఏఐ, వినియోగాన్ని అన్వేషించాలని రైల్వే మంత్రి అధికారులను ప్రోత్సహించారు.

# తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం !

**ఉదయం న్యూస్ వనపర్తి**



.నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ BCF రాష్ట్ర అధ్యక్షులు , ఈరోజు హైదరాబాదులోని తీన్మార్ మల్లన్న న్యూస్ ఆఫీస్ పై తెలంగాణ జాగృతి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం , తీన్మార్ మల్లన్న పై దాడి చేసి రక్తపాతాన్ని సృష్టించిన తెలంగాణ జాగృతి గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలి ఈ దాడికి కారకురాలైన ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయాలి మరియు ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలి ! బీసీల గొంతుకై , బహుజన ఆశాదీపమై క్యూ న్యూస్ వేదికగా బీసీలకు బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ఎండగడుతున్న తీన్మార్ మల్లన్న సహించలేకనే తెలంగాణ జాగృతి నేత ఎమ్మెల్సీ కవిత దాడి చేయించిందని ఈ దాడిని అగ్రకులాలు బీసీలపై చేసిన దాడిగా గుర్తిస్తున్నామని వెంటనే ఎంఎల్సి కవిత తీన్మార్ మల్లన్న క్షమాపణ చెప్పి మరోసారి ఇలాంటి హింసాత్మక చర్యలకు పూనుకోవాలని హామీ ఇవ్వాలని కల్వకుంట్ల కవితలు హెచ్చరిస్తున్నాము . బీసీలు శాంతియుతంగా జనాభా దామాషా ప్రకారం ఎవరితో వారు అంతా అనే శుత్రీకరణతో 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తుంటే ఆ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తీన్మార్ మల్లన్న అణచివేస్తే బీసీ ఉద్యమం అణిగిపోతుందని ఆలోచించడం తెలివి తక్కువ తనం ఏది ఏమైనా బీసీల ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై ఈ విధంగా భౌతికంగా దాడి చేయడం హింసాత్మక చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధం కాబట్టి ఎమ్మెల్సీ కవితలు వెంటనే అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎమ్మెల్సీగా బర్త్ చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈరోజు వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్ లో బీసీఎఫ్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ ఇదేవిధంగా స్పందించి తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని తీవ్రంగా వ్యతిరేకించాలని కోరుతున్నాం. మాజీ ఎంపీటీసీ బీసీ నాయకులు వసంతం సుబ్బయ్య మాట్లాడుతూ పది సంవత్సరాలుగా తెలంగాణ మీద పడి దోచుకుతున్నది సరిపోక బీసీలను అవమానపరిచే అగౌరవపరిచి రాజ్యాధికారానికి దూరంగా ఉంచి కక్ష సాధించిన టిఆర్ఎస్ ప్రభుత్వం దొరల ప్రభుత్వం ఇప్పుడిప్పుడే మొసలి కన్నీరు కారుస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బూటకపు ఉద్యమాలను నిర్వహిస్తూ బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత ఈ విధంగా రెచ్చిపోయి ప్రజాస్వామ్య వ్యతిరేకంగా బీసీల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం ఎమ్మెల్సీ కవితను వెంటనే అరెస్ట్ చేయాలని తీన్మార్ మల్లన్న న్యూస్ కార్యాలయం పై దాడి చేసిన జాగృతి గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మెల్సీ కవితను పదవి నుండి బర్తడే విషయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతయ్య , బి సి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెల్లి విల్లా తిరుపతయ్య యాదవ్ , జిల్లా అధికార ప్రతినిధి అక్కల నాగరాజుగౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు వి సురేందర్ బాబు , రాష్ట్ర నాయకులు పుట్టపాకుల బాలస్వామి , ఎంపీటీసీల సంఘం , టీడీపీ రాష్ట్ర నాయకులు పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు , కల్మూరి వెంకటేశు, మిద్దె నాగేష్ కళాకారులు , గంధం రాములు మాదిగ ఏదుట్ల విష్ణు, యూసఫ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 16న బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై తుగ్గలిలో వైసిపి కార్యకర్తల సమావేశం

ముఖ్య అతిథులుగా హాజరవుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి. మండల అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి.

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



ఈ నెల 16వ తేదీ బుధవారం రోజున సాయంత్రం 3 గంటలకు బాబు షూరిటీ మోసం గ్యారంటి అనే కార్యక్రమం పై మండల కేంద్రమైన తుగ్గలిలోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి ఇంటి నందు వైసిపి నాయకుల,కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి తెలియజేశారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి హాజరవుతున్నారు.కావున మండలం లోని వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు,ఎంపీటీసీలు, జడ్పిటిసి,ఎంపీపీ లు అందరు హాజరై ఈ సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి తెలియజేశారు.

## రామన్నగట్టు రిజర్వాయర్ పనులు ప్రారంభించకపోతే

# ఆందోళన చేపడతాము.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



నిధులున్న నిర్లక్ష్యమెందుకు?పరిపాలన చేతకాక ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వనపర్తి మండలం కాశింనగర్ ఎర్రగట్టు తండాకు చెందిన ఏం.నరసింహ,నీలేశ్వర్ ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40మంది కార్యకర్తలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి. ఆర్.ఎస్ పార్టీలో చేరినారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లు వేశామని కానీ ఉన్న సంక్షేమ పథకాలకు కోతలు పెట్టడం,రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ నిర్లక్ష్యం చేయడంతో గౌరవ నిరంజన్ రెడ్డి గారి వల్లే అభివృద్ధి సాధ్యం అని పార్టీలో చేరుతున్నాం అని అన్నారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాసింనగర్ చుట్టూ పక్కల తండాలు సాగునీటి కోసం పడుతున్న కష్టాలు చూసి కె.సి.ఆర్ ని ఒప్పించి 3.10.2023రోజు 50కోట్ల రూపాయలు రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ కోసం మంజూరు చేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వాయర్ నిర్మాణ పనులు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం చేసి రైతులను ఇబ్బంది పెడుతుందని ఆయన విమర్శించారు. వెంటనే ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులతో ప్రజలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాము అని గౌరవ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతకాక సంక్షేమ పథకాలు రైతు భరోసా, రైతు భీమా,రైతు రుణ మాఫీ,ధాన్యంపై బోనస్ ఎగ్గొట్టారని అన్నారు. కె.సి.ఆర్ హయాములో 11విడతలుగా రైతు బంధు 72వేల815కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎకరానికి 15వేలు ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ యువతకు 2లక్షల ఉద్యోగాలు,ఆసరా పింఛన్లు 4వేలు,తులం బంగారం,మహిళలకు 2500అని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా ఎస్.టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, ధర్మా నాయక్,గోపాల్ నాయక్,రవిప్రకాష్ రెడ్డి,మాధవ్ రెడ్డి,నరేష్, ఏర్వ.సాయి ప్రసాద్,మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ పూర్ నరసింహ,ప్రేమ్ నాథ్ రెడ్డి,చిట్యాల.రాము, సక్రూ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# B. ED విద్యార్థి సౌమ్య శ్రీ కి న్యాయం జరిగే వరకూ NSUI పోరాడుతూనే ఉంటుంది .

**ఉదయం న్యూస్ వనపర్తి.**






NSUI జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి గారి మరియు NSUI రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి ఆదేశాల మేరకు ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ లో NSUI ఆధ్వర్యంలో బాలికల విద్యార్థిలతో సౌమ్యశ్రీ కి జరిగిన అన్యాయం పట్ల నిరసన తెల్పడం జరిగింది .NSUI నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం లోని బాలాసోర్ లో ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం లో రెండోవ సంవత్సరం %B. Ed% చదువుకునే సౌమ్యశ్రీ అనే ఒక విద్యార్థి ని పాటలు చెప్పే సమీర్ సాహూ ఉపాధ్యడు తనని లైంగిక వేధింపులు లకు గురిచేస్తున్నాడని ప్రధాన ఉపాధ్యాడు కి చెప్పిన వాలు ఏ మాత్రం లెక్కచేయకుండా నిర్లక్ష్యం తో ఉండటం వల్ల తాను పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోవడం జరిగింది . తోటి విద్యార్థి కాపాడడానికి వెళ్లి తను సగం గాయాలతో బ్రతికి బైట పడింది అ ఇద్దరి క్షతగాత్రులు భువనేశ్వర్ లోని ఎయిమ్స్ ఆస్పత్రి కి తరలించడం జరిగింది . దీని తదనత్రం అక్కడ వైద్యులు సౌమ్యశ్రీ యొక్క శరీరం 90% కాలిపోయింది అని తేల్చి చెప్పడం జరిగింది . ఈ సంఘటన జరగడానికి గల ముఖ్య కారణం ఫకీర్ మోహం విశ్వ విద్యాలయం యాజమాన్యం
మరియు అక్కడి పోలీస్ ల నిర్లక్ష్యం మే కారణం .నరేంద్ర మోడీ " భేటీ బచావో భేటీ పఢావో " అనే కార్యక్రమం చేపట్టారు దేశంలో గానీ బీజేపీ పాలిత రాష్ట్రాలలో గానీ ఏ ఒక్క విద్యార్థి కి ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరగట్లేదు అన్నారు. ABVP లో పని చేసే విద్యార్థి కే భద్రత లేకపోతే సామాన్య విద్యార్థులకు ఎం భద్రత ఉంటుంది అని ఈ సభ ముఖంగా ప్రశ్నినించడం జరిగింది .
అలాగే సౌమ్యశ్రీ కి న్యాయం జరిగే వరకి NSUI పోరాడుతానే ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టి బొమ్మ దగ్నం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో NSUI జిల్లా నాయకులు బి శ్రీకాంత్,గంధం కుమార సంగక్కర, శేషాంక్ సాగర్ , మహేందర్ సింగ్ కార్తీక్ , అనిల్ కుమార్, ఎంజి నబిల్, జానకి రాముడు యాదవ్,కే శవ కుమార్,లోకేష్, మూడవత్ సిద్ధార్థ , సూర్యవంశం శివ, కిరణ్,నరేష్ యాదవ్ పసుల శివ మరియు బాలిక విద్యార్థులు పాల్గొనడం జరిగింది .

# ప్రజలతో టిడిపి నాయకుల మమేకం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ లోని సిద్ధవటం రోడ్డు 13 వ వార్డ్ లో సోమవారం టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యువనేత రితేష్ రెడ్డికి స్థానిక టిడిపి నేతలు బాణసంచా పేల్చుతూ పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులతో కలిసి సుమిత్ర నగర్, మహబూబ్నగర్ వీధులలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అక్కడి స్థానికులు పలు సమస్యలను యువనేత రితేష్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వారి సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న సచివాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, బిగ్ బాస్, నాగభూషణం, ఆలంగీర్, పి అర్ పి భాష, శివయ్య స్వామి, ఖాజా, డిష్ ప్రతాప్, కాట్రాజ్, రైస్ మిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# MP డా: మల్లురవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**



నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదిన సందర్భంగా సోమవారం వనపర్తి సభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుహైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఎంపీ నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారుఉన్నత విద్యావంతుడు, పిలిస్తే పలికే నాయకుడు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గా వ్యవహరిస్తూ నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసే డా: మల్లురవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారుకార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, పెద్దమందడి మహేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తల్లీ నీకు వందనం..

శ్రీకాకుళం: బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలని.. పేదరికం చదువుకు అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేస్తోంది. జూన్ 12 నుంచి తల్లికి వందనం పథకం ప్రారంభించగా.. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి రూ.13000 చొప్పున జమ చేశారు. అయితే తనకు వచ్చిన తల్లికి వందనం డబ్బులు వెనక్కి ఇచ్చేసిందో అమ్మ. శ్రీకాకుళం జిల్లా గార మండలంలో ఈ ఘటన జరిగింది. దీంతో ఆ అమ్మను అభినందిస్తూ.. తల్లీ నీకు వందనం అంటూ ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

"పిల్లల చదువుకు తల్లిదండ్రుల్లా ఆలోచిస్తూ కూటమి ప్రభుత్వమే అన్నీ సమకూరుస్తోందని, తల్లికి వందనం పథకం కింద తన ఖాతాలో పడిన 13 వేలుకి మరో రెండు వేలు కలిపి 15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని అందించిన తల్లీ నీకు వందనం.



శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం-మత్స్యలేశం ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువు తున్న కుమారుడికి వచ్చిన తల్లికి వందనం నిధులు అదే పాఠశాల అభివృద్ధికి అందించిన తల్లికి అభినందనలు. విద్యా వ్యవస్థ బలోపేతానికి మేము చేస్తున్న కృషికి మీలాంటి వారి సహకారం తోడు కావడం చాలా సంతోషం." అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.

ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వస్తే.. కళింగపట్నం - మత్స్యలేశం ప్రభుత్వ పాఠశాలలో ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మత్స్యలేశం గ్రామానికి చెందిన ఓ మహిళ కుమారుడు.. స్థానికంగా ఉన్న పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. దీంతో తల్లికి వందనం పథకం కింద ఆమె బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం రూ.13000 జమ చేసింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన రూ.13000లతో పాటుగా మరో రూ.2000 కలిపి మొత్తం రూ.15000 స్కూలుకు ఇచ్చేసిందా మహిళ.

ప్రభుత్వం తన కొడుకు చదువుకునేందుకు అన్ని సదుపాయాలు కల్పించిందని.. యూనిఫామ్, బూట్లు, పుస్తకాలు.. మధ్యాహ్నం భోజనం పెడుతున్నారని.. తమకు అవి చాలని ఆ మహిళ చెప్పింది. తల్లికి వందనం డబ్బులు తమకు అవసరం లేదని.. ఈ 15 వేలు స్కూలు అభివృద్ధికి ఉపయోగించండి అంటూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా స్కూలు హెడ్మాస్టర్ చేతికి అందజేసింది. దీంతో ఈ విషయం వైరల్ కాగా.. నారా లోకేష్ ఆ మహిళను అభినందించారు.

# 28 ఏళ్ల యువకుడికి పరిచయమైన 40 ఏళ్ల వివాహిత..

విజయవాడ: అతనో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. వయసు 28 ఏళ్లు.. ఊరు విజయవాడ . ఉండేది మాత్రం హైదరాబాద్‌లో.. భాగ్యనగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మధ్య గజిబిజీగా, ఉరుకుల పరుగుల జీవితం గడిపిన అతను.. కాస్త రిలాక్స్ అవుదామనుకున్నాడు. సొంతూరికి వెళ్లి స్నేహితుల మధ్యన ఛిల్ అవుదామని భావించాడు. కానీ ఆ నిర్ణయమే తనను చిక్కుల్లో పడేస్తుందని ఊహించలేకపోయాడు. ఓ పరిచయం తనను ఇరకాటంలో పడేస్తుందని.. ఓ వ్యక్తి తనను ఇబ్బందులకు గురిచేస్తారని అనుకోలేదు పాపం. హైదరాబాద్ నుంచి భుజాన బ్యా వేసుకుని విజయవాడకు బయల్దేరాడు. ఊరికి చేరిన తర్వాత తన ఫ్రెండ్స్‌తో కలిసి పార్టీలో పాల్గొన్నాడు. ఆ పార్టీలో కలిసిన వ్యక్తి, అయిన పరిచయం.. తనను ఇబ్బందుల్లో పడేశాయ్. ఇక్కడ సీన్ కట్ చేస్తే..

ఆమె వయసు సుమారుగా 40 వరకూ ఉంటుంది. భర్త, పిల్లలు.. చక్కటి సంసారం, ఇబ్బందులు లేకుండా గడిచిపోతున్న జీవితం. కానీ మనిషి బుర్ర మా చెడ్డది కదా.. ప్రశాంతంగా ఉండనివ్వదు. ఆమె కూడా అంతే. యవ్వనం దశ దాటేసింది.. సుమారుగా సగం జీవితాన్ని చూసేసింది. కానీ.. జీవితంలో ఏదో వెలితి అనుకుందో, లేదా లైఫ్ అంటే ప్రతిరోజూ పండగలా ఉండాలని భ్రమపడిందో.. బండి గాడి తప్పింది. రైల్వే ట్రాక్ మీద జెట్ స్పీడుతో వెళ్తున్న జీవితం ట్రాక్ తప్పింది. అలా ఆమె కూడా జీవితంలో కొత్త రుచులు కోరుకుంది. చక్కని సంసారాన్ని వదిలి.. స్థానికంగా ఉండే యువకులతో స్నేహం, పార్టీలు ఇలా.. అదిగో అప్పుడే మన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పరిచయం అయ్యాడు.

పార్టీలో ఇద్దరి మధ్య మాటలు కలిశాయి. మీరెక్కడుంటారు.. మీరెక్కడుంటారు అంటూ మొదలైన సంభాషణలు.. ఇంటి వరకూ వెళ్లాయి. వయసు తెచ్చిన యాంగ్జైటీనో, మరొకటో తెలియదు కానీ మనోడు.. తన వివరాలు అన్నీ చెప్పేశాడు. ఇంటి అడ్రస్ కూడా చెప్పేశాడు. కానీ జరగబోయే ముప్పును, రాబోయే ప్రమాదాన్ని పసిగట్టలేకపోయాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో పరిచయం పెంచుకున్న వివాహిత.. ఆ తర్వాత అతని ఇంటికి వెళ్లింది.. ఇంట్లో వాళ్లను కూడా పరిచయం చేసుకుంది. అది మొదలు అప్పటి నుంచి మన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు బొమ్మ త్రీడీలో కనిపించడం మొదలెట్టింది. పదే పదే ఆమె నుంచి ఫోన్లు, మెసేజ్‌లు.. కొన్ని రోజులు ఫోన్ కాల్స్ మాట్లాడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు ఆ తర్వాత సినిమా మొదలైంది. వివాహిత నుంచి ఇబ్బంది కలిగించేలా మెసేజ్‌లు.. తరుచుగా ఫోన్లు.. మనోడికి విసుగొచ్చింది. ఆంటీ ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం మానేశాడు. అప్పుడే వివాహితలోని మరో కోణం వెలుగుచూసింది. తనతో సన్నిహితంగా ఉండకపోతే చచ్చిపోతానంటూ బెదిరించడం మొదలుపెట్టింది. దీంతో ఏం చేయాలో పాలుపోని యువకుడు పోలీసులను ఆశ్రయించాడు. తనకు ఆంటీతో కలిగిన పరిచయం.. ఆ పరిచయం తెచ్చిన ఇబ్బందులు.. ఇలా వరుసగా తన గోడు వెళ్లబోసుకున్నాడు. దీంతో వివాహితను స్టేషన్‌కు పిలిపించారు పోలీసులు.. ఇద్దరిని కూర్చోబెట్టి మాట్లాడారు. ఈసారికి సరిపోయిందని.. ఇంకోసారి ఫోన్, మెసేజులు చేసుకుంటున్నారని తెలిస్తే చర్యలు తీసుకుంటామంటూ వార్నింగ్ ఇచ్చి ఇళ్లకు పంపించారు. అలాగే ఓ పార్టీలో కలిసిన ఆంటీ.. మన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను పోలీస్ స్టేషన్ గడప తొక్కేలా చేసింది.


# వారికి కొత్తగా పింఛన్లు.. ప్రభుత్వం ఉత్తర్వులు..

ఏపీ: ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో భూమి లేని మరో 1575 కుటుంబాలకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇటీవల జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అమరావతిలో భూమి లేని సుమారు 19 వేల మందికి పింఛన్లు అందిస్తున్నారు. తొలుత రూ.2 500గా ఉన్న ఈ పింఛన్లను ఆ తర్వాత రూ.5000లకు పెంచారు. తాజాగా మరో 1575 కుటుంబాలకు పింఛన్లు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు పింఛన్లు అందించనుంది. ఇప్పటికే ఈ విధానం అమల్లో ఉండగా.. తాజాగా మరో 1575 కుటుంబాలకు పింఛన్లు అందించనుంది. 2015లో ఇంటింటి సర్వే ద్వారా అమరావతిలో భూమి లేని పేదలకు పింఛన్లు మంజూరు చేశారు. అయితే వివిధ కారణాలతో ఈ 1575 కుటుంబాలకు పింఛన్ నిలిచిపోయింది. ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో ఈ విషయంపై చర్చించారు. ఈ 1575 కుటుంబాలకు పింఛన్లు అందించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ఆ నిర్ణయం ఆధారంగా ఆదివారం అమరావతిలో భూమి లేని 1575 కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేయాలంటూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి. మరోవైపు రాజధాని అమరావతి పరిధిలో ఉండే 29 గ్రామాలలో భూములు లేని పేదలకు 2014- 2015 నుంచి పింఛన్లు అందిస్తున్నారు. తొలుత నెలకు రూ.2500 పింఛన్ రూపంలో అందించగా.. ఆ తర్వాత పింఛన్ మొత్తాన్ని రూ.5000లకు పెంచారు. అయితే వైసీపీ హయాంలో వీరికి పింఛన్లు సరిగా పంపిణీ చేయలేదని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పింఛన్ల పంపిణీ కోసం నిధులు కూడా విడుదల చేసింది.

అమరావతిలో 19 వేలమంది వరకూ భూమిలేని పేదలకు పింఛన్లు అందిస్తున్నారు. ఇప్పుడు మరో 1575 కుటుంబాలకు అందించనుండటంతో ఈ సంఖ్య 20 వేలు దాటనుంది. మరోవైపు రాజధాని అమరావతి నిర్మాణానికి భూసమీకరణ సమయంలో భూములిచ్చిన రైతులకు కౌలు డబ్బులు, భూములు లేని పేదలకు పింఛన్లు అందిస్తామని అప్పట్లో టీడీపీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ మేరకు కౌలు డబ్బులు, పింఛన్లు అందిస్తోంది.

ఇక అమరావతిపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే అమరావతిలో క్వాంటం వ్యాలీ, అమరావతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, అమరావతి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ సిటీ వంటి నిర్మాణాలను చేపట్టనుంది. ఇందుకోసం రెండోసారి భూమిని సమీకరించే ఆలోచనలో ఉంది. రాజధాని భవిష్యత్తు అవసరాల కోస మరింత భూమి అవసరం అవుతుందని ప్రభుత్వం చెప్తోంది. అమరావతి ఎయిర్‌పోర్టు కోసం 5000 ఎకరాలు, స్పోర్ట్స్ సిటీ కోసం 2500 ఎకరాల భూమి అవసరం అవుతుందని అంచనా వేస్తోంది.



# అన్యమత ఉద్యోగులు ఉన్నది నిజమే'

ఏపీ: టీటీడీలో అన్యమత ఉద్యోగులున్నారన్న ఆరోపణలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధృవీకరించారు. గతంలో హిందువులు కాని వారిని నియమించారని, వారిని బదిలీ చేసేందుకు నివేదిక కోరినట్లు తెలిపారు. దేవదాయ శాఖకు టీటీడీ నుంచి రావాల్సిన నిధులపై ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. నిరుద్యోగ వేదపండితులకు ఆర్థిక సహాయం, కనకదుర్గమ్మ ఆలయానికి భూమి లీజు వంటి అంశాలపై చర్చించారు. ఆగస్టులో దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాలకు పాలకవర్గాలను నియమిస్తామని మంత్రి వెల్లడించారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ ణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులు ఉన్నది వాస్తవమే అని అంగీకరించారు. శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీటీడీలో హిందూయేతర ఉద్యోగులు ఉన్నారనేది నిజమేనని ఆయన తెలిపారు. గతంలో టీటీడీ కాలేజీలు, స్కూళ్లు, పరిపాలన విభాగాల్లో హిందువులు కాని వారిని ఉద్యోగులుగా నియమించారని ఆయన చెప్పారు.

ఎంతమంది ఉన్నారనే దానిపై నివేదిక కోరామని.. ఉద్యోగుల సర్వీస్ రూల్స్ ప్రకారం వారిని ఏ విభాగాలకు బదిలీ చేయాలో నిర్ణయిస్తామని తెలిపారు. దేవదాయ శాఖకు టీటీడీ నుంచి ఎంత సీజీఎఫ్ రావాలనే దానిపై కూడా చర్చించామని.. ఈ అంశంపై ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఆనం స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యిమందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని.. వారికి సనాతన ధర్మంపై విశ్వాసం లేదంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ రెండు రోజుల కింద ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై మంత్రి ఆనం స్పందిస్తూ.. టీటీడీలో అన్యమత ఉద్యోగులు ఉన్నారని.. అయితే వారు ఎంతమంది ఉన్నారనే దానిపై పూర్తి నివేదిక ఇవ్వాలని టీటీడీని కోరినట్లు తెలిపారు. ఉద్యోగుల సర్వీస్ రూల్స్‌ను పరిశీలించి, న్యాయపరమైన సమస్యలు ఏమైనా తలెత్తుతాయా అని తెలుసుకున్న తర్వాత వారిని ఏ విభాగాలకు బదిలీ చేయాలో నిర్ణయిస్తామని మంత్రి తెలిపారు. టీటీడీ నుంచి దేవదాయ శాఖకు ఎంత సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) రావాలనే అంశంపై కూడా మంత్రి ఆనం ఈ సమావేశంలో చర్చించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రితో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ వేదపండితులకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించే అంశంపై కూడా చర్చించారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో ఉన్న 2.10 ఎకరాల భూమిని అమ్మవారి ఆలయానికి లీజుకు ఇవ్వాలని కోరగా, టీటీడీ సానుకూలంగా స్పందించింది. ఈ స్థలం అందుబాటులోకి వస్తే కార్ పార్కింగ్, వసతి సముదాయాలు, కొత్త రోడ్డును నిర్మించవచ్చు. దీనివల్ల భక్తులు ఒక మార్గంలో పైకి వెళ్లి, మరో మార్గంలో కిందకు వచ్చే అవకాశం ఉంటుంది. దేవదాయ శాఖ పరిధిలో రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఆదాయం ఉన్న 1,014 ఆలయాలకు ఆగస్టులో కొత్త పాలకవర్గా లను నియమిస్తామని మంత్రి తెలిపారు. అలాగే, రూ.25 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు ఆదా యం ఉన్న 500 ఆలయాలకు రెండు, మూడు నెలల్లో పాలకవర్గాలను నియమిస్తామని ఆయన చెప్పారు.

# నంద్యాలలో టీడీపీకి షాక్..

నంద్యాల: జిల్లా రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. భూమా కుటుం బానికి మద్దతుదారులుగా ఉన్న ఓ ఎంపీటీసీ, ఆమె భర్త తమ పదవులకు రాజీనామా చేశారు. శిరివెళ్ల మండలం గుంప్రమాన్‌దిన్నె ఎంపీటీసీ తులసమ్మ, ఆమె భర్త, వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఛైర్మన్ కుందనూరు మోహన్ రెడ్డి తమ పదవులను రాజీనామా చేశారు. వీరు వైసీపీలోకి వెళ్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఖండించిన మోహన్ రెడ్డి.. తాము వ్యక్తిగత కారణాలతో పదవులకు రాజీనామా చేశాం కానీ.. పార్టీకి కాదని.. టీడీపీలోనే కొనసాగుతామని క్లారిటీ ఇచ్చారు.

రాజకీయాల్లో సాధారణంగా విపక్ష పార్టీలో ఉన్న నేతలు రాజీనామాలు చేస్తుంటారు. అధికార పార్టీ ఆశీర్వాదం కోసం, లేదా అధికార పార్టీలలోకి చేరాలనే ఉద్దేశంతో విపక్ష పార్టీలకు వీడ్కోలు చెప్తుంటారు. కానీ నంద్యాల జిల్లాలో మాత్రం ఇందుకు భిన్నంగా జరిగింది. అధికార టీడీపీకి ఇద్దరు నేతలు షాక్ ఇచ్చారు. నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలంలోని గుంప్రమాన్‌దిన్నె ఎంపీటీసీ తులసమ్మ , ఆమె భర్త కుందనూరు మోహన్ రెడ్డి తమ పదవులకు రాజీనామా చేశారు. మోహన్ రెడ్డి వాటర్ యూజర్స్ అసోసియేషన్ చైర్మన్‌గా ఉన్నారు. తులసమ్మ శిరివెళ్ల ఎంపీడీవోకు రాజీనామా పత్రం అందజేయగా.. మోహన్ రెడ్డి కలెక్టర్‌ను కలిసి తమ రాజీనామా లేఖ సమర్పించారు.

భూమానాగిరెడ్డి విధేయులుగా ఇన్నేళ్లు భూమా అఖిలప్రియ వెన్నంటే నడిచామని.. కానీ కార్యకర్తలకు సరైన గుర్తింపు, న్యాయం దక్కడం లేదని రాజీనామా సందర్భంగా మోహన్ రెడ్డి దంపతులు ఆరోపణలు చేశారు. ఈ క్రమంలోనే పదవులకు రాజీనామా చేసినట్లు రెండు రోజుల కింద వెల్లడించారు. అధికార టీడీపీకి, అందులోనూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు మద్దతుదారులుగా ఉన్న వీరు రాజీనామా చేయడం రాజకీయంగా కలకలం రేపింది. అలాగే ఎంపీటీసీ, ఆమె భర్త తమ పదవులకు రాజీనామా చేయడంతో ఇద్దరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి.

అయితే రెండు రోజుల్లోనే పరిస్థితులు మారిపోయాయి. వైసీపీలో చేరనున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని మోహన్ రెడ్డి తాజాగా ఖండించారు. తాము తమ పదవులకు రాజీనామా చేశాం కానీ, పార్టీకి కాదని.. టీడీపీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. తమ ప్రాణం ఉన్నంత వరకూ భూమానాగిరెడ్డి కుటుంబానికి విధేయులుగానే ఉంటామని.. అఖిలప్రియ ఏ నిర్ణయం తీసుకుంటే తమది కూడా అదే బాటేనని కుందనూరు మోహన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. వ్యక్తిగత కారణాలతోనే పదవులకు రాజీనామాలు చేశామని.. భూమా వారసులతోనే తమ ప్రయాణం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. స్థానికంగా నెలకొన్న కారణాలతోనే తమ పదవులకు రాజీనామా చేసినట్లు మోహన్ రెడ్డి వెల్లడించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన ప్రాదేశిక ఎన్నికల్లో వైసీపీ దాదాపుగా అన్నిచోట్లా ఏకపక్ష విజయాలు సాధించింది. అయితే గుంప్రమాన్‌దిన్నెలో మాత్రం మోహన్‌రెడ్డి తన భార్యను ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దింపి విజయం సాధించారు. అలాగే రాజకీయంగా మొదటి నుంచి భూమా కుటుంబానికి మోహన్ రెడ్డి కుటుంబం మద్దతుదారులుగా కొనసాగుతున్నారు. అయితే ఊహించని రీతిలో భార్యాభర్తలు ఇద్దరూ తమ పదవులకు రాజీనామా చేయటంతో నంద్యాల రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చ జరుగుతోంది.

# ఆ గోదావరి వరదను ఆపండయ్యా..

ఏపీ: గోదావరి వరద నీరు వృథాగా సముద్రంలోకి పోతుండటంపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 50, 60 టీఎంసీల నీరు వృథాగా పోతుంటే తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు నీటిని తరలించే ఏపీ ప్రభుత్వ ప్రయత్నాలను తెలంగాణ అడ్డుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



రెండు తెలుగు రాష్ట్రాల్లో బనకచర్ల ప్రాజెక్టు వివాదంపై వాడీవేడిగా చర్చ జరుగుతోన్న సంగతి తెలిసిందే. వృథాగా పోయే గోదావరి వరద జలాల్లో సుమారు 200 టీఎంసీల నీటిని వినియోగించుకోని రాయలసీమతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఈ నీరు మళ్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును డిజైన్ చేసింది. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల తమకు నష్టం కలుగుతుందని తెలంగాణ ప్రభుత్వం దీన్ని అడ్డుకుంటుంది. ఇది కాస్త రెండు రాష్ట్రాల మధ్య వివాదం రాజేసిన సంగతి తెలిసిందే.

ఇదిలా ఉంటే గోదావరి వరదపై టీడీపీ ఎమ్మెల్యే చేసిన ట్వీట్ రెండు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో.. గోదావరి నదికి వరదలు వచ్చాయి. ఈ వరద నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. దీనిపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. గోదావరి వరదను ఆపండంటూ తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులపై ఆయన విమర్శలు చేశారు. రోజుకు 50, 60 టీఎంసీల నీరు సముద్రంలోకి పోతుంటే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు వివాదం నడుస్తున్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.

# త్వరలోనే థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్...

ఏపీ: విశాఖవాసులకు సూపర్ న్యూస్.. త్వరలోనే థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ మీ సొంతం కానుంది. విశాఖపట్నంలోని కైలాసగిరి వద్ద కొత్త రోప్‌వే ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం కైలాసగిరి వద్ద ఉన్న రోప్‌వే కేవలం 400 మీటర్లు దూరం మాత్రమే ఉంది. దీనికి తోడు దీనిని నిర్వహిస్తున్న సంస్థ లీజు కూడా పూర్తికానుంది. ఈ నేపథ్యంలో కైలాస గిరి వద్ద కొత్త రోప్‌వే నిర్మించాలని వీఎంఆర్డీఏ ప్రణాళికలు రూపొందించింది. ఇందుకోసం టెండర్లు సైతం ఆహ్వానిస్తోంది. 1.5 కిలోమీటర్ల మేర కొత్త రోప్?వే ఏర్పాటు చేయనున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పాటుగా పర్యాటక రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను ఉపయోగించుకుని టూరిజం రంగాన్ని అభివృద్ధి చేయాలనేది ఏపీ ప్రభుత్వం ఆలోచన. పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం ఇలా వివిధ రకాల ఆలోచనలు చేస్తోంది. అలాగే హోమ్‌స్టేలను ఏర్పాటు చేస్తూ పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తోంది. ఇక ఏపీ టూరిజంలో విశాఖది కీలక స్థానం. సాగర తీరం అందాలను చూసేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. విశాఖలో ఉన్న సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక అందాలకు ముగ్ధులై పోతుంటారు. ఇక విశాఖ అందాలకు మరింత వన్నెలు అద్దే విధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే కైలాసగిరి వద్ద పర్యాటకుల కోసం కొత్త సౌకర్యాలు ఏర్పాటు చేస్తోంది. కైలాసగిరి నుంచి సముద్రం, ఇటు విశాఖ అందాలను పర్యాటకులు వీక్షించేలా విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కైలాసగిరి వద్ద గ్లాస్ బ్రిడ్జి రూపొందిస్తున్నారు. ఈ గ్లాస్ బ్రిడ్జి త్వరలోనే పర్యాటకుల కోసం అందుబాటులోకి రానుంది. అలాగే కైలాసగిరి వద్ద కొత్త రోప్‌వే ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం కైలాసగిరి వద్ద రోప్‌వే ఉంది. అయితే దీని లీజు పూర్తైంది. దీంతో కొత్త రోప్‌వే నిర్మించాలని ఆలోచిస్తోంది వీఎంఆర్డీఏ. ఇక ప్రస్తుతం ఉన్న రోప్‌వే కేవలం 400 మీటర్ల దూరం మాత్రమే ఉండటంతో ప్రయాణికులకు అసలైన మజా లభించడం లేదు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని కొత్త రోప్‌వే నిర్మించనున్నారు.


కొత్తగా నిర్మించే రోప్‌వే కొండ కింద ఉన్న తెలుగు మ్యూజియం వరకూ ఏర్పాటు చేయనున్నారు. తెన్నేటి పార్క్ వద్ద ప్రారంభమై.. కైలాసగిరి మీదుగా తెలుగు మ్యూజియం వరకూ కొత్త రోప్‌వే ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 1.5 కిలోమీటర్ల మేరకు కొత్త రోప్‌వే నిర్మించనున్నారు. నాలుగు స్టేషన్లు ఉండే అవకాశం ఉంది. అలాగే తెన్నేటి పార్క్ వద్ద వాహనాల పార్కింగ్ కోసం కూడా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ కొత్త రోప్‌వే నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించారు. ఆగస్ట్ 5వ తేదీ వరతూ టెండర్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది. జూలై 22వ తేదీన ప్రీ బిడ్ మీటింగ్ జరగనుంది. కొత్త రోప్‌వే నిర్మాణం పూర్తై అందుబాటులోకి వచ్చిన తర్వాత.. ఇప్పుడున్న రోప్‌వే మూసివేయనున్నారు.

# పవన్ కళ్యాణ్ న్యాయం చేయాలి.. లేకుంటే పోరాటం..

శ్రీకాళహస్తి: జనసేన కార్యకర్త రాయుడు హత్య కేసు సంచలనం రేపుతోంది. ఈ కేసులో జనసేన నేత కోట వినుత దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తమిళనాడు పోలీసులు వీరిని అరెస్ట్ చేశారు. అయితే తన అన్న హత్య వెనుక కోట దంపతుల హస్తం ఉందని శ్రీనివాసులు అలియాస్ రాయుడు చెల్లెలు కీర్తి ఆరోపించారు. తమను కూడా చంపేస్తామని బెదిరించారని.,. పవన్ కళ్యాణ్ తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

శ్రీకాళహస్తి జనసేన నేత కోట వినుత వ్యవహారం ఏపీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. జనసేన పార్టీ ఆమెను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే తమ అన్న శ్రీనివాస్‌ను కోట వినుత దంపతులే హత్య చేయించారని శ్రీనివాస్ అలియాస్ రాయుడు సోదరి ఆరోపిస్తున్నారు. శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసంపాళెంనికి చెందిన శ్రీనివాసులు హత్యకు గురయ్యారు. శ్రీనివాసులు అలియాస్ రాయుడు జనసేన పార్టీ కార్యకర్త. అలాగే కోట వినుత కుటుంబం వద్ద సహాయకుడిగా, డ్రైవర్‌గా పనిచేశారు. శ్రీనివాసులు హత్యకు వినుత, చంద్రబాబు దంపతులే కారణమని చెన్నై పోలీసులు ప్రకటించారు. వారిని అరెస్ట్ కూడా చేశారు. దీంతో కోట వినత వ్యవహారం ఏపీలో రాజకీయంగా కాకరేపుతోంది.

మరోవైపు శ్రీనివాసులు అలియాస్ రాయుడుది పేద కుటుంబం. అమ్మానాన్న లేరు. అమ్మమ్మ వద్దే ఉంటున్నాడు. అప్పుడప్పుడూ అమ్మమ్మ వద్దకు వెళ్లివస్తున్న శ్రీనివాసులు జూన్ 21 నుంచి ఇంటికి రాలేదు. దీంతో అప్పటి నుంచి కుటుంబసభ్యులు కంగారుపడుతుండగా.. శ్రీనివాసులు దారుణంగా హత్యకు గురయ్యాడనే వార్త వారిని కలిచివేస్తోంది. అయితే తమ అన్న శ్రీనివాసులును చంపింది కోట వినుత దంపతులేనని శ్రీనివాసులు సోదరి కీర్తి ఆరోపించారు. కోట వినుత వద్ద 15 ఏళ్ల నుంచి తన అన్న పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు.



"వినుత వాళ్ల దగ్గర 15 నుంచి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు, వాళ్ల దగ్గరే నమ్మకంగా ఉంటూ వస్తున్నాడు. ఈ మధ్యన కిందపడి కాలికి దెబ్బ తగిలిందని ఫోన్ చేస్తే చూడ్డానికి వెళ్లాం. ఏం జరిగిందని అడిగితే వాళ్ల మనుషులు మా అన్నయ్యను మాట్లాడనివ్వలేదు. చుట్టూ కూర్చున్నారు. మాకు ఏమీ చెప్పనియ్యలేదు. జూన్ 21వ తేదీ ఇంట్లో నుంచి పంపిచేశామని చెప్పారు, కానీ వాళ్లే ఇదంతా చేశారు. వాళ్ల దగ్గరే పెట్టుకుని చివరకు చంపేశారు. మేము వెళ్లినప్పుడు ఎవరైతే ఐదు మంది ఉన్నారో.. ఇప్పుడు కూడా వాళ్లే చంపినట్లు బయటపడ్డారు. దీన్ని ఇంతటితో వదలం. మాకు న్యాయం జరగాలి." అని కీర్తి డిమాండ్ చేశారు.

"జనసేన పార్టీనే నమ్ముకుని ఉన్నాం. ఆ పార్టీ తరపున పవన్ కళ్యాణ్ గారు న్యాయం చేయాలి. లేకపోతే ఇంకో పార్టీ తరుపున పోరాడుతాం. ఇంతటితో వదిలిపెట్టం. వారిని నాలుగు రోజులు జైల్లో వేసి వదిలేస్తామంటే ఒప్పుకునేది లేదు. అలా చేస్తే మరొకరికి ఇలా జరిగే అవకాశం ఉంది. వాళ్లు బయటకు వస్తే మమ్మల్ని ఏదో ఒకటి చేస్తారు. కూలీనాలీ చేసుకుని బతికేటోళ్లం. మమ్మల్ని కూడా చంపేస్తామని బెదిరించారు. మా అమ్మమ్మకు డబ్బులిస్తాం ఏమీ చెప్పొద్దని అడిగారు. డబ్బులతో కొనాలని చూశారు కానీ మేం లొంగలేదు. మాకు న్యాయం కావాలి. ఎంత తప్పుచేసినా చంపే హక్కు వారికి లేదు" అని శ్రీనివాసులు సోదరి కీర్తి కోరారు.

# ఇక సెలవు



**కృష్ణా జిల్లా నూజివీడు సమీపంలోని కంకిపాడు గ్రామంలో 1942, జులై 10న జన్మించిన కోట శ్రీనివాసరావు 1978లో 'ప్రాణం ఖరీదు' చిత్రంతో సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. ప్రతిఘటన, అహ నా పెళ్లంట.. చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్న ఆయన అక్కడి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. నాలుగు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న కోట సుమారు 750కి పైగా చిత్రాల్లో నటించారు. భారతీయ జనతా పార్టీలో చేరి 1999లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గాను 2015లో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారం అందించింది. కొంతకాలంగా వయోభారంతో బాధపడుతోన్న ఆయన సినిమాలకు పూర్తిగా దూరమై ఇంటికే పరిమితమయ్యారు.**

**తెలుగు సినీ ఇండస్ట్రీలో విలక్షణ నటుడిగా ప్రసిద్ధిగాంచిన కోట శ్రీనివాసరావు ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. జులై 10న పుట్టినరోజు జరుపుకున్న ఆయన మూడు రోజులకే ఈ లోకాన్ని విడిచి వెళ్లడం అందరినీ కలిచివేస్తోంది. 83 ఏళ్ల కోట శ్రీనివాసరావు కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. కోట మరణం పట్ల తెలుగు సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన్ని కడసారి చూసేందుకు తరలివచ్చి కోట పార్థివ దేహానికి నివాళు లర్పిస్తున్నారు.మరోవైపు చాలా మంది సెలబ్రెటీలు సోషల్ మీడియాలో కోట శ్రీనివాసరావుకి నివాళు లు అర్పిస్తున్నారు. జూ.ఎన్టీఆర్, మహేష్ బాబు, కళ్యాణ్ రామ్.. కోట నటనని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా ట్వీట్ చేశారు.నాటకాల నుంచి సినిమాల్లోకి వచ్చిన కోట శ్రీనివాసరావు 'ప్రతిఘటన'తో తిరుగులేని నటుడిగా మారారు. ఇక డి.రామానాయుడు నిర్మాతగా సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జంధ్యాల డైరెక్షన్లో వచ్చిన 'అహ నా పెళ్లంట' చిత్రం ఆయన్ని స్టార్ నటుడిని చేసేసింది. అందులో పరమ పిసినారి లక్ష్మీపతి పాత్రలో ఆయన్ని చూస్తే ఎవరికైనా యావగింపు రావడం ఖాయం. మాసిపోయిన చిన్న పంచె, బనియన్ మీదనే సినిమా మొత్తం కనిపిస్తారాయన. అలాగే పగిలిపోయిన కళ్లద్దాలు పెట్టుకుని, జుట్టు లేకుండా చిన్న తలకట్టుతో క్రాఫ్ చేయించుకుని వెరైటీగా ఉంటుంది ఆయన గెటప్. ఈ క్యారెక్టర్‌ని ముందుగా రావు గోపాలరావుతో చేయించాలని రామానాయుడు అనుకోగా.. కొత్త నటుడైతే బాగుంటుందని జంధ్యాల పట్టుబట్టి మరీ కోట శ్రీనివాసరావును తీసుకున్నారట. ఈ మూవీ తర్వాత కోట శ్రీనివాసరావు ఇక వెనుదిరిగి చూసుకోలేదు. విలన్, కమెడియన్, సెంటిమెంట్ ఇలా సినీ ఇండస్ట్రీలో ఆయన వేయని పాత్ర లేదంటే అతిశయోక్తి కాదేమో.**

## కోట శ్రీనివాసరావు కాలధర్మం..



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల ప్రధాని నరేంద్రమోదీ సంతాపం తెలిపారు. ఆయన మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. "కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. సినిమా పట్ల ఆయనకు ఉన్న ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞతో ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతారు. తన అద్భుతమైన ప్రదర్శనలతో కొన్ని తరాల ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో ముందు ఉండటమే కాకుండా పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారు. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఓం శాంతి" అని ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

## ఇద్దరం ఒకే సినిమాతో ఎంట్రీ ఇచ్చాం..



లెజెండరీ నటుడు కోట శ్రీనివాసరావు మరణంపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. "ప్రాణం ఖరీదు" చిత్రం ద్వారా కోటతో కలిసి సినిమా రంగంలోకి ప్రవేశించానని గుర్తుచేసుకున్నారు. కామెడీ, విలన్, సపోర్టింగ్ క్యారెక్టర్ అనే తేడా లేకుండా ఆయన చేసిన ప్రతి పాత్ర తనదైన శైలిలో ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయిందన్నారు. ఇటీవల కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయనను తీవ్రంగా ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. "కోట గారి లాంటి గొప్ప నటుడి మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు" అంటూ, కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మరణంతో తెలుగు సినీ పరిశ్రమ విషాదంలో కూరుకుపోయింది. కొన్ని వందల సినిమాల్లో నటించి ఎన్నో విభిన్న పాత్రలు పోషించిన ఆయన ఇక లేరని తెలిసి సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి చెందుతున్నారు. కోట లాంటి మహా నటుడు సినీ ఇండస్ట్రీలో మరొకరు లేరని.. ఆయన లాంటివారు మళ్లీ రారని కొనియాడుతు న్నారు. ఆయన మరణవార్త తెలియగానే సినీ, రాజకీయ ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపా న్ని తెలియజేస్తున్నారు. హీరో చిరంజీవి కూడా కోట మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. ఆయనతో తనకున్న బంధాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

## ఏ పాత్రలోనైనా ఒదిగిపోయారు



కోట శ్రీనివాసరావు మరణం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పిస్తూ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. 'తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణమైన నటనకు చిరునామాగా నిలిచిన శ్రీ కోట శ్రీనివాసరావు గారు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్ధిస్తున్నాను. తెలుగు తెరపై ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష... యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. పిసినారిగా, క్రూరమైన విలన్‌గా, మధ్య తరగతి తండ్రిగా, అల్లరి తాతయ్యగా... ఏ పాత్రలోనైనా ఒదిగిపోయారు. 1999-2004 మధ్య శాసన సభ్యుడిగా సేవలందించారు. కోట శ్రీనివాసరావు గారితో మా కుటుంబానికి మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. అన్నయ్య చిరంజీవి గారు నటించిన ప్రాణం ఖరీదుతోనే కోట గారు చిత్రసీమకు పరిచయం అయ్యారు. నా మొదటి చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయిలో ఆయన ముఖ్యమైన పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆ తరువాత గోకులంలో సీత, గుడుంబా శంకర్, అత్తారింటికి దారేది, గబ్బర్ సింగ్ తదితర చిత్రాల్లో కలిసి నటించాము. కోట శ్రీనివాసరావు గారు డైలాగ్ చెప్పే విధానం, హావభావాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. కోట శ్రీనివాసరావు గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను' అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు పవన్ కళ్యాణ్.

## ఆయన సినిమాలు చూస్తూ నేర్చుకున్నాం



కోట శ్రీనివాసరావు గారి మరణవార్త విని చాలా బాధపడ్డా. ఆయన మృతి వ్యక్తిగతంగా మాకు తీరని లోటు. ఎందుకంటే ఆయన సినిమాలు చూస్తూ ఎన్నో నేర్చుకున్నాం. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. కోట గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా." అంటూ మహేష్ బాబు పోస్ట్ పెట్టారు.

## ఆ పేరే చాలు..



కోట శ్రీనివాసరావు గారు ఆ పేరే చాలు.. ఎనలేని నటనా చాతుర్యం గుర్తుకు వస్తుంది. ప్రతి పాత్రకి తనదైన శైలిలో ప్రాణం పోసిన మహానటుడు ఆయన. నా సినీ ప్రయాణంలో ఆయనతో నటించిన, పంచుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకి, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అంటూ ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు.

## మహానటుడ్ని కోల్పోయాం



"తెలుగు సినీ రంగం ఒక మహానటుడిని కోల్పోయింది.. కోట శ్రీనివాస రావు గారు చూపిన నటన, ఆయన చేసిన విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను." అంటూ కళ్యాణ్ రామ్ ట్వీట్ చేశారు.

## విభిన్న పాత్రలను నటుడు



కోట శ్రీనివాసరావు మృతికి మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు అని తెలిపారు. ప్రేక్షక హృదయాల్లో తన స్థానాన్ని పదిలపరుచుకున్నారని చెప్పారు. కోట మరణంతో సినీరంగం ఒక గొప్ప నటుడుని కోల్పోయి ందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## సినీ రంగానికి తీరని లోటు



కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


## ఒక గొప్ప నటుడ్ని కోల్పోయాం



ఇక కోట శ్రీనివాసరావుకి చాలా ఆత్మీయుడైన బ్రహ్మానందం ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. కోట పార్థివదే హాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు.

సినీ పరిశ్రమ ఒక గొప్ప నటుడ్ని కోల్పోయిందని.. ఇది ఎప్పటికీ తీరని లోటు.. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా అంటూ బ్రహ్మానందం చెప్పారు. కెరీర్‌లో అహ నా పెళ్లంట, గణేష్, గాయం, ఆ నలుగురు, ప్రతిఘటన సహా పలు చిత్రాల్లో కోట నటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అంటూ ట్వీట్ చేశారు. 'ఈ ప్రపంచంలో నటన ఉన్నంతకాలం కోట శ్రీనివాసరావు బ్రతికే ఉంటారని బ్రహ్మానందం అన్నారు. కోట భౌతిక కాయానికి నివాళులర్పించిన ఆయన భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కోట శ్రీనివాసరావు ఇక లేరన్న విషయాన్ని తాను నమ్మకలేకపోతున్నానన్నారు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తిని కోల్పోవడం దేశానికి, సినీ ఇండస్ట్రీకి తీరని లోటని అన్నారు.

## రెండ్రోజుల క్రితమే ఫోన్ చేశా..



ఇంటికొస్తానని చెప్పా.. ఈలోపే వెళ్లిపోయాడు కోట శ్రీనివాసరావు మరణంపై నటుడు బాబూ మోహన్ భావోద్వేగానికి గురయ్యారు. "కోట శ్రీనివాసరావు నాకు సొంత అన్న కంటే ఎక్కువ. ఇద్దరం షూటింగులకు కలిసి వెళ్లి, పక్కపక్క గదుల్లో ఉండే వాళ్లం. ఆయన నా కోసం అన్నం కలిపి తినిపించిన రోజులున్నాయి. రెండు రోజులు క్రితమే ఫోన్ చేశాను. ఇంటికి వస్తా అన్నాను. కానీ నా కోటన్న చెప్పకుండా వెళ్లిపోయాడు" అంటూ భావోద్వేగానికి గురయ్యారు బాబూమోహన్. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. 'ఒకే తల్లికి పుట్టకపోయినా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండేవాళ్లం. ఈరోజు మా కోటన్న నాకు చెప్పకుండానే వెళ్లిపోయాడు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు సీనియర్ కమెడియన్ బాబూమోహన్ . కోట శ్రీనివాసరావు భౌతిక కాయానికి నివాళులర్పించిన బాబూ మోహన్.. నిర్జీవంగా ఉన్న కోటని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. తన అన్న ఇకలేడంటూ బోరున విలపించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కోటతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీరుమున్నీరయ్యారు. ఇద్దరం కలిసి సినిమాల్లోనే కాదు బయట కూడా ఎంతో సరదాగా ఉండేవాళ్లం. రెండ్రోజుల క్రితమే ఫోన్ చేసి మాట్లాడా. నేనొచ్చేసరికి నా కోటన్న వెళ్లిపోయాడు. ఇంటికి ఎప్పుడు వెళ్లినా ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడు. ఆయనకు రక్తం పంచుకొని పుట్టిన అన్నదమ్ములున్నా నన్ను సొంత తమ్ముడిలా భావించేవాడు. ఏ ఊరికి షూటింగ్‌కి వెళ్లినా పక్క పక్క గదుల్లోనే ఉండేవాళ్లం. షూటింగ్ ఉన్నప్పుడు భోజనం సమయంలో నాకు అన్నం కలిపి తినిపించేవాడు. సినీ ఇండస్ట్రీలో కోటన్న నాకెంతో అండగా నిలబడ్డాడు. ంండ్రోజుల క్రితం ఫోన్ చేసి మాట్లాడుకున్నాం. ఇంటికొస్తా అని చెప్పాను. ఈలోగా నాకు చెప్పకుండానే పైలోకాలకు వెళ్లిపోయాడని తెలిసి తట్టుకోలేకపోయా. అలాంటి మంచి మనిషి, గొప్ప నటుడు మళ్లీ దొరకడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు బాబూమోహన్.

## మరణం బాధాకరం



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోట భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. "ఆయన విలక్షణ నటుడు, మానవతావాది. వందలాది సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. కుమారుడి అకాల మరణంతో కోట బాగా కుంగిపోయారు. మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా" అని వెంకయ్యనాయుడు తెలిపారు.

## మీ పాత్రలు బతికే ఉంటాయి



"సినీ రంగంలో ఉన్న అతి కొద్దమంది గొప్ప నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన నటనతో నా సినిమాలు 'శివ', 'గాయం', 'మనీ', 'సర్కార్', 'రక్త చరిత్ర' మరింత ప్రభావవంతంగా వచ్చాయి. అది వెలకట్టలేనిది. కోట శ్రీనివాసరావు గారు మీరు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ, మీ పాత్రలు బతికే ఉంటాయి" – దర్శకుడు రాంగోపాల్‌వర్మ

## "కోటగారి నటన మన తరం నేర్చుకోవాల్సింది"



విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల సినీ ప్రముఖులు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తనికెళ్ల భరణి మాట్లాడుతూ "కోటగారు మిత్రుడే కాదు, నటనలో నా గురువు" అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, "కోటగారి నటన మన తరం అంతా నేర్చుకోవాల్సింది" అని అన్నారు. ఇంకా అనేకమంది నటులు కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి నివాళులు అర్పించి ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కోట శ్రీనివాసరావుతో వ్యక్తిగతంగా ఎంతో అనుబంధం కలిగి ఎన్నో సినిమాల్లో కలిసి నటించిన తనికెళ్ల భరణి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంరతం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు మృతితో సినీ పరిశ్రమ కూలిపోయిందన్నారు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి నటుడిగా కోట్లాది మంది ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిచు కోవడం సామాన్య విషయం కాదన్నారు. సినిమాల్లోకి రాక ముందునుంచే కోట శ్రీనివాసరావుతో తనకు అనుబంధం ఉందని.. ఇద్దరం కలిసి ఎన్నో నాటకాల్లో కలిసి నటించామన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని.. ఆయన మృతిని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## తిరిగి చూసుకునే అవసరం లేకుండా పోయింది



కోట శ్రీనివాసరావుతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఆయనొక ఎక్స్‌క్లూజివ్ నటుడు. ఎవరినీ అనుకరించేవాడు కాదు. వ్యంగ్యంగా చేయడంలో ఆయనకు తిరుగులేదు. బ్యాంక్ ఉద్యోగం చేస్తూ నాటకాల్లో నటించేటప్పుడు కోట నన్ను ఓ సలహా అడిగారు. త్వరలోనే బ్యాంక్ మేనేజర్‌ని అవుతాను. ఈ టైమ్‌లో సినిమాల్లోకి రావాలా?.. వద్దా... అని సందిగ్ధంలో ఉన్నాను ఏదైనా సలహా ఇవ్వండి అని నన్ను అడిగారు. నేను ఇచ్చిన సలహా నచ్చే ఆయన సినిమాల్లోకి వచ్చారు. నాటకాల్లో నటించే టైమ్‌లో కోట శ్రీనివాసరావు గురించి క్రాంతి కుమార్ గారికి చెబితే ఆయన 'ప్రాణం ఖరీదు' సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. 'ప్రతిఘటన' సినిమా తర్వాత ఆయన ఇక తిరిగి చూసుకునే అవసరం లేకుండా పోయింది. మా జయభేరి సంస్థలోనూ చాలా సినిమాల్లో నటించారు. కొన్ని పాత్రలు ఆయన కోసమే పుట్టాయేమో అనిపిస్తుంది' అన్నారు మురళీమోహన్.

## ముక్కుసూటి మనిషి... అందరికీ నచ్చడు




కోట శ్రీనివాసరావుపై నటుడు ప్రకాష్‌రాజ్ ఎమోషన ల్‌గా స్పందించారు. కోట గారు ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి. ఎవరిని మెప్పించాలన్న ఆలోచన ఎప్పుడూ ఉండేది కాదు. అందుకే అందరికీ నచ్చేవారు కాదు. కానీ ఆయన మాటల్లోనూ, మనసులోనూ నిజాయితీ ఉండేది. తెలుగు నటులకు అవకాశాలు తగ్గుతున్నాయనే బాధ ఆయనలో ఎప్పుడూ ఉండేది," అని అన్నారు. ఆయన సహజ నటన, నిజాయితీ, జీవితంలో ఎదుర్కొన్న బాధను బయటకు చూపించని తీరు నిజంగా గొప్పది' అంటూ కొనియాడారు ప్రకాష్‌రాజ్. కోట శ్రీనివాసరావు లాంటి గొప్పనటులు అరుదుగా పుడతారని అన్నారు నటుడు ప్రకాష్‌రాజ్ . తాను సినీ ఇండస్ట్రీకి రాకముందు నుంచి ఆయన సినిమాలు చూసేవాడినని తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ నటుడైన కోట శ్రీనివాసరావు మరణం సినీ ఇండస్ట్రీకి తీరని లోటని అన్నారు. కోట శ్రీనివాసరావు మరణం వ్యక్తిగతంగా తనకు ఎంతో వేదన కలిగించిందన్నారు. ఆదివారం కోట శ్రీనివాసరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన ప్రకాష్‌రాజ్.. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కోటతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## చాలా బాధగా ఉంది




కోట శ్రీనివాస రావు గారు మరణించారని ఇప్పుడే తెలిసింది. మా సంస్థలో ఆయన ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించారు. ఆయన లేరన్న విషయం తెలిసి చాలా బాధేసింది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా అని వీడియో షేర్ చేశారు **దిల్ రాజు.**

## "ఒక దిగ్గజ నటుడు..



కోట శ్రీనివాసరావు గారి మరణ వార్త నన్నెంతో కలచివేసింది. నటనలో నిష్ణాతుడు, పోషించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన లెజెండ్. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి" – **రాజమౌళి**

## నేర్చుకుంటూ పెరిగాను



కోట శ్రీనివాస రావును చూస్తూ, ఆరాధిస్తూ.. ఆయన్నుంచి నేర్చుకుంటూ పెరిగాను. ఆయ న నా కుటుం బంలో వ్యక్తిలా ంటి వారు. ఆయనతో కలిసి పని చేసిన క్షణాలు.. నాకు తీపి జ్ఞాపకాలు. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" – సినీనటుడు రవితేజ

## కడుపులు చెక్కలయ్యేలా నవ్వించి..



విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి మరణం తెలుగు ఇండస్ట్రీకి మాత్రమే కాదు ఇండియన్ సినిమాకు తీరని లోటు. ఆయన నటన అద్భుతం. స్క్రీన్ మీద కొన్నిసార్లు భయపెట్టి.. చివరికి ఇలా మనకు బాధ మిగిల్చి వెళ్లిపోయా రాయన. అలాంటి నటుడు మళ్లీ తెలుగు ఇండస్ట్రీకి దొరకరు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా" **– సాయి దుర్గా తేజ్**

## హృదయం ముక్కలైంది



"ఒక దిగ్గజ నటుడు.. మంచి మనసు ఉన్న వ్యక్తి.. పద్మశ్రీ కోట శ్రీనివాస రావు గారు తెలుగు సినిమాపై చెరగని ముద్ర వేశారు. నాకెంతో ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. ఆయన మరణ వార్త విని నా హృదయం ముక్కలైంది" **– మంచు మనోజ్**

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,